# అత్యుత్తమ విద్య ద్వారా సంచలనాత్మక విజయాలు




వివరాలు మెయిన్‌లో

ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి
గురువారం | 24 ఏప్రిల్, 2025 | పేజీలు : 08

## బోనస్ ఇస్తామని.. బోగస్ చేసిండ్రు..!

* కార్మికుల పక్షపాతి టిబిజికెఎస్ యూనియన్
* 'సింగరేణి' ఆత్మీయ సమ్మేళనంలో ఎమ్మెల్సీ కవిత
* ఉగ్రదాడిని ఖండిస్తూ కొవ్వొత్తులతో ర్యాలీ, నివాళులు



**ప్రజాపక్షం/గోదావరిఖని :** సింగరేణి కార్మికులకు బోనస్ ఇస్తానని చెప్పి మూడు రంగుల జెండా బోగస్ చేసిందని ఎమ్మెల్సీ, బిఆర్ఎస్ పార్టీ నాయకురాలు, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. బుధవారం రాత్రి గోదావరిఖని ప్రధాన చౌరస్తా వద్ద తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో కవిత పాల్గొని ప్రసంగించారు. టిబిజికెఎస్ గుర్తింపు యూనియన్‌గా ఉన్న సమయంలో ఇచ్చిన హామీలను అన్నింటిని నెరవేర్చిందన్నారు. దసరా బోనస్ ఇప్పించిన ఘనత కెసీఆర్, టిబిజికెఎస్‌కే దక్కుతుందన్నారు. తాము పదవిలో ఉన్న లేకున్న కార్మికుల పక్షపాతిగా వ్యవహరిస్తున్నామన్నారు. ఇప్పటికే సింగరేణిలో మూడు రంగుల జెండా కార్మికులకు మూడు నామాలు పెట్టుందన్నారు. ఆసలు సింగరేణిని ఆగం చేసిందే ఎర్రజెండా పార్టీ అని ఆరోపించారు. రానున్న ఎన్నికల్లో టిబిజికెఎస్‌ను గెలిపించుకోవాలని, యూనియన్‌లో యువ నాయకత్వానికి ప్రాధన్యత ఇవ్వనున్నట్లు తెలిపారు. బొగ్గు గనుల ప్రైవేటీకరణ విషయంలో ప్రభుత్వం మాట తప్పిందన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో సింగరేణి కార్మికుల పోరాటం మరువలేనిదన్నారు. సింగరేణిని ప్రైవేటు పరం చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రలు చేస్తున్నదన్నారు. సింగరేణిలో లాభాల వాటాను కార్మికులకు చెల్లించకుండా మోసం చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కోరుకంటి చందర్, రాష్ట్ర నాయకుడు కౌశిక హరి, టిబిజికెఎస్ నాయకులు పాల్గొన్నారు. కాగా, కాశ్మీర్ పహేల్గామ్ ఉగ్రదాడిని ఖండిస్తూ, పర్యాటకుల మృతి పట్ల సంతాపం వ్యక్తం చేస్తూ గోదావరిఖనిలో బుధవారం రాత్రి నిర్వహించిన కొవ్వొత్తుల ర్యాలీలో ఎమ్మెల్సీ కవిత పాల్గొన్నారు. బాధిత కుటుంబాలకు న్యాయం చేయాలని కోరారు. మరొసారి ఉగ్రదాడి జరగకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలన్నారు.

## స్మార్ట్ సిటీ నిధులు దుర్వినియోగంపై చర్యలేవీ?

* గ్రామ పంచాయతీలకు మళ్లించి అధికార దుర్వినియోగం
* ఉన్నతాధికారులు కావడంతోనే కేసు తప్పుదోవ పట్టిస్తున్నారు
* అంబేద్కర్ స్టేడియంలో ఉచిత సమ్మర్ క్యాంపు నిర్వహించాలి
* మాజీ మేయర్ సర్దార్ రవీందర్ సింగ్



**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి:** గ్రామ పంచాయతీ అభివృద్ధికి స్మార్ట్ సిటీ నిధులు దారి మళ్లించడం నిధులు, అధికార దుర్వినియోగమేనని మాజీ మేయర్ సర్దార్ రవీందర్ సింగ్ అన్నారు. ఈ విషయంలో నగరపాలక కమిషనర్, ఎస్ఈలపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినా ఆరు నెలలుగా చర్యలు తీసుకోకపోవడం అనుమానాలకు తావిస్తోందని ఆరోపించారు. తొలుత ఎఫ్ఐఆర్ నమోదు చేయకపోతే హైకోర్టు ఆర్డర్ ద్వారా తూతూ మంత్రంగా తప్పుడు సెక్షన్లతో కేసు నమోదు చేసారని ఆరోపించారు. సామాన్యులకో న్యాయం? అధికారులకో న్యాయమా? అని ప్రశ్నించారు. కరీంనగర్‌లో ఓ హోటల్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కరీంనగర్ జిల్లాలో పనిచేసిన ప్రిన్సిపాల్ సెక్రటరీ అరవింద్ కుమార్ ప్రమేయం ఉందని పేర్కొన్నారు. అధికారులు చేసిన అవినీతి, తప్పులు బట్టబయలు అవుతాయనే ఫైల్స్ మాయం చేస్తున్నారని ఆరోపించారు. ఈ విషయంలో కలెక్టర్ చర్యలు తీసుకోకుండా మౌనం పాటించడం సరికాదన్నారు. అధికారులంతా కలిసి ఆర్అండ్‌బి పర్మిషన్ లేకుండానే చొక్కారావు విగ్రహాన్ని ఏర్పాటు చేశారని, తెలంగాణ తల్లి విగ్రహాన్ని అమ్ముకున్న చరిత్ర వారిదేనన్నారు. ఒక్కో జంక్షన్‌కు రూ.4 కోట్లు పెట్టి ఖర్చు చేస్తున్నా సంవత్సరాల తరబడి ఇంకా నిర్మాణ పనులు తూతూ మంత్రంగా కొనసాగుతున్నాయని అన్నారు. జిల్లాలోని అంబేద్కర్ స్టేడియంలో పేద బడుగు బలహీన వర్గాల వారికి ఆడుకునే హక్కు లేదా? అని కలెక్టర్‌ను ప్రశ్నించారు. క్రీడల పేరుతో స్టేడియంలో ప్రతి ఆటకు వసూళ్లకు పాల్పడుతున్నారని ఆరోపించారు. గతంలో తాను నగర మేయర్ గా ఉన్నప్పుడు స్వయంగా పిల్లలకు ఉచితంగా తరువాయి 8లో

## ప్రధాన మంత్రి పచ్చి కార్మిక వ్యతిరేకి




* మే 20న జరిగే దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెకు సిపిఐ జిల్లా కమిటీ సంపూర్ణ మద్దతు
* సిపిఐ జిల్లా కార్యదర్శి గుంటి వేణు.

**ప్రజాపక్షం/రాజన్నసిరిసిల్లప్రతినిధి :** కార్మికులు పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను 4లేబర్ కోడులుగా మోదీ ప్రభుత్వం మార్చివేసిందని సిపిఐ జిల్లా కార్యదర్శి గుంటి వేణు విమర్శించారు. బుధవారం సుభాష్ నగర్ సిపిఐ కార్మిక భవనంలో సమా వేశం నిర్వహించి ఆయన మాట్లాడారు. ప్రధాన మంత్రి పచ్చి కార్మిక వ్యతిరేకి అన్నారు. కార్పొరేట్ శక్తులకు భారత దేశంలోని వనరులను దోచిపెడుతూ అదానీ అంబానీల ఆస్తులు పెంచడానికి లక్షల కోట్లు ఆస్తులు దోయడానికి ప్రధాన మంత్రి మోదీయే మార్గమును సుగమనం చేస్తున్నారని మండిపడ్డారు. దేశంలో అమలు అవుతున్న తరువాయి 8లో

## భూభారతిపై రైతులకు అవగాహన

* -ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్
* భూభారతిపై హన్మాజీపేటలో అవగాహన సదస్సు
* హాజరైన కలెక్టర్ సందీప్ కుమార్ ఝా




**ప్రజాపక్షం/వేములవాడ రూరల్ :** భూభారతి చట్టంపై రైతులకు అవగాహన కల్పించాలని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. భూభారతి చట్టంపై అవగాహన సదస్సును వేములవాడ రూరల్ మండలం హన్మాజిపేటలో బుధవారం ఏర్పాటు చేయగా ముఖ్య అతిథులుగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా హాజరయ్యారు. ఈ సందర్భంగా విప్ మాట్లాడుతూ భూ సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం సరైన ప్రణాళికతో భూభారత చట్టాన్ని తీసుకువచ్చిందని తెలిపారు. భూ సమస్యలతో బాధపడే వారంతా చట్టాన్ని సద్వినియం చేసుకొని హక్కులు పొందాలని పిలుపునిచ్చారు. రైతులకు ఉచిత న్యాయ సహాయం అందజేస్తారని వివరించారు. గ్రామ రెవిన్యూ రికార్డుల నిర్వహణ ఉంటుందని పేర్కొన్నారు. ప్రజా ప్రభుత్వంలో 20 వేల కోట్ల పై చిలుకు రూపాయలతో 2 లక్షల వరకు రుణమాఫీ చేయడం జరిగిందని వివరించారు. 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, 500 కి సిలిండర్, ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం లాంటి సంక్షేమ పథకాలను అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రజా ప్రతినిధులు పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపు నిచ్చారు. హన్మాజీపేట్ పేట బ్రిడ్జి నిర్మాణం పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని పేర్కొన్నారు. హన్మాజీపేట్ పేట బ్రిడ్జి నిర్మాణ సమయంలో ఇబ్బందులు ఎదురైతే తాను, కలెక్టర్ వచ్చి సమస్య పరిష్కారం చేయడం జరిగిందని గుర్తు చేశారు. దేశంలో ఎక్కడ లేని విధంగా సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. రైతులు అందించిన సన్నపు వడ్లకు బోనస్ చెల్లించడం జరుగుతుంది. తద్వారా రైతులకు ఒక భరోసాతరువాయి 8లో

## వరి కొనుగోలు కేంద్రంలో అక్రమాలు

రాజకీయ అండతో దోపిడీ, రైతుల కన్నీళ్లు!



వివరాలు మెయిన్‌లో...

## హామీల అమలుకు కృషి



మే 20న జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి ● కార్మిక సంఘాల దుష్ప్రచారాలను నమ్మకండి : రాజ్ కుమార్

వివరాలు మెయిన్‌లో...

## ఉగ్రవాదుల దిష్టిబొమ్మ దహనం






ప్రజాపక్షం/గోదావరిఖని:కాశ్మీర్ పహేల్గాంలో ఉగ్రవాదుల దాడిని ఖండిస్తూ గోదావరిఖని ప్రధా న చౌరస్తా వద్ద యూత్ కాంగ్రెస్ అధ్య క్షులు కౌటం సతీష్ ఆధ్వర్యంలో ఉగ్రవాదుల దిష్టిబొమ్మను బుధవారం దగ్ధం చేశారు. 27 మంది పర్యాటకులను అకారణంగా చంపిన ఉగ్రవాదులను వదిలిపెట్టకూడదని, వారిని కఠి నంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. యావత్ దేశ ప్రజలందరూ ఉగ్రదాదులను ఖండిస్తూ బా ధిత కుటుంబాలకు అండగా నిలవాలన్నారు. దేశ ప్రజలను కాపాడలేని అమిత్‌షా తన మంత్రి పదవికి రాజీనామా చేయాలని, బిజెపి ప్రభుత్వం గద్దె దిగాలని నినాదాలు చేశారు. కాంగ్రెస్ నగర అధ్యక్షుడు బొంతల రాజేష్, నాయకులు మహంకాళిస్వామి, ముస్తాఫా, కాల్వ లింగస్వామి, తదితరులు పాల్గొన్నారు.

## ఉగ్రదాడిని ఖండిస్తూ నిరసన ర్యాలీ

ప్రజాపక్షం/ముస్తాబాద్ : పెహల్‌గాం ఉగ్ర దాడి నేపథ్యంలో ముస్తాబాద్‌లోని వివేకానంద విగ్రహం వద్ద బిజెపి నేతలు పాకిస్తాన్ దిష్టి బొమ్మ దహనం చేసి కోవ్వొత్తులతో నిరసన తెలి పారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా అంజా గౌడ్ మాట్లాడుతూ భార త్‌పై ఉగ్రవాదులను దాడికి ఉసిగొల్పిన పాకిస్తా న్‌కు వ్యతిరేకంగా వారునినాదాలు చేశారు. పాకిస్తాన్‌లో అసమర్థ నాయకత్వం ఉందని ఫైర్ అయ్యారు. అంతర్గత వ్యవహారాన్ని సరిదిద్దుకో లేని స్థితిలో పాక్ ఉందని ధ్వజమెత్తారు. ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న ఆ దేశం కొట్టుమిట్టాడుతున్న భారత్‌పై కయ్యానికి కాలు దువ్వుతుందని ఆక్షే పించారు. ఇలాంటి దాడులతో భారత్‌ను భయ పెట్టలేరని అన్నారు. కార్యక్రమంలో మండల అ ధ్యక్షుడు మెరుగు అంజా గౌడ్, మల్లారం సంతో ష్ రెడ్డి, బాద నరేష్, మెంగని మహేందర్, గోపి, రమేష్, క్రాంతి, కోల కృష్ణ, పద్మ పాల్గొన్నారు.

# రైల్వే పైవంతెన నిర్మించాలని ఎంపికి వినతి



ప్రజాపక్షం/గోదావరిఖని : ఆర్‌ఎఫ్‌సిఎల్, గౌతమిన గర్ ప్రధాన రహదారిపై ఉన్న బొగ్గు, యూరియా రవాణా రైల్వే ట్రాక్ కారణంగా ఇక్కడ నిత్యం రైల్వేగేట్ మూసి, తీస్తుండటంతో వాహనాల రాకపోకలకు స్థానిక ప్రజలు, కర్మాగారం కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదు ర్కొంటున్నారని, రైల్వేగేట్ తొలగించి రైల్వే పైవంతెన నిర్మించాలని కోరుతూ పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృ ష్ణకు వినతిపత్రం అందజేసినట్లు స్థానిక నాయకుడు దబ్బెట భానుచందర్ తెలిపారు. బుధవారం గోదావరిఖ నికి వచ్చిన ఎంపీని కలిసి రైల్వేగేట్ సమస్య గురించి వివరించినట్లు తెలిపారు. ఈ గేట్ కారణంగా ఇక్కడి 20 గ్రామాల ప్రజలు, సింగరేణి, ఆర్‌ఎఫ్‌సిఎల్, ఎన్‌టిపిసి కార్మికులు నిత్యం ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తెలి పారు. ద.మ.రై., స్థానిక పరిశ్రమల యాజమాన్యాలతో మాట్లాడి పైవంతెన నిర్మించాలని కోరినట్లు తెలిపారు.

# ఎఫ్‌ఎల్‌ఎన్ ఛాంపియన్‌షిప్ అవార్డు ప్రదానం



ప్రజాపక్షం/అంతర్గాం: పెద్దపల్లి జిల్లా అంతర్గాం మం డలం గోలివాడ ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలకు జిల్లాస్థాయి ఎఫ్‌ఎల్‌ఎన్ ఛాంపియన్‌షిప్ అవార్డు లభిం చింది. పాఠశాలల్లో విద్యార్థులు తెలుగు, ఆంగ్లము ధార ళంగా చదవడం, గణిత చతుర్విధ ప్రక్రియలు సులభం గా చేయడం వంటి ప్రక్రియలకు ఇటీవల జిల్లాస్థాయిలో పోటీలు నిర్వహించారు. విద్యార్థుల సామర్థ్యాన్ని ఆర్పీలు పరిశీలించి ఎంపిక చేశారు. గోలివాడ పాఠశాల విద్యార్థులు ఈ పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచారు. ఈ అవార్డుకు ఎంపికైన ప్రధానోపాధ్యాయుడు జొన్నల రవీందర్‌కు కలెక్టరేట్ కార్యాల యంలో జిల్లా విద్యాధి కారి డి.మాధవి ప్రశంస పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి కె.ఏకాంబరం, ఉపా ధ్యాయులు జనగామ శారద, ఎ.జయప్రద, కె.కవితాదే వి లు ప్రధానోపాధ్యాయుడిని అభినందించారు.

# వేసవిలో పిల్లల పట్ల జాగ్రత్త వహించాలి





✻ గోదావరిఖని సీఐ ఇంద్రసేనారెడ్డి

ప్రజాపక్షం/గోదావరిఖని : పాఠశాలలు, కళాశాలలకు సెలవులు రావడంతో పిల్లల పట్ల తల్లిదండ్రులు చాలా జాగ్రత్తగా ఉండాలని, ఎంత పనిలో ఉన్న సరే పిల్లలపై ఓ కన్నేసి ఉంచాలని, పిల్లల పట్ల అప్రమత్తంగా లేకుంటే ప్రమాదాల బారిన పడే అవకాశం ఉందని గోదావరిఖని ఒకటో పట్టణ సీఐ ఇంద్రసేనారెడ్డి తల్లిదండ్రులకు సూచించారు. బుధవారం గోదావరిఖని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు జి.మల్లేషం ఆధ్వర్యంలో విద్యార్థులు, తల్లిదండ్రులతో ఏర్పాటు చేసిన సమావేశంలో సీఐ పాల్గొని మాట్లాడారు. బావుల్లో, చెరువుల్లో ఈత కొట్టేందుకు పంపించవద్దని, ద్విచక్ర వాహనాలు నడపకుండా చూడాలని, సోషల్ మీడియా బారిన పడకుండా చూడాలని, చెడు అలవాట్లకు దూరంగా ఉంచాలని, ఎండలో బయట తిరగకుండా చూడాలన్నారు. పిల్లలను ఇంట్లో ఎక్కువ సమయం ఉంచుకొని సంప్రదాయ పనులు నేర్పించాలన్నారు. అదేవిధంగా గోదావరిఖని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో గోదావరిఖని ఒకటో పట్టణ పోలీస్‌స్టేషన్ సీఐ2 రవీందర్, విఠల్‌నగర్‌లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఎస్.ఐ. రమేష్‌లు విద్యార్థులు, తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించారు. వేసవిలో పిల్లల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సూచనల గురించి అవగాహన కల్పించారు.

## ప్రతికార చర్యలు తప్పవు..

- హిందు ఉత్సవకమిటి సభ్యులు



ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట : జమ్ముకాశ్మీర్ అనంత్‌నాగ్ జిల్లాలో 29 మంది విదేశీ పర్యటకులను చంపిన హి ంసకాండ సూత్రదారులను భారత్ విడిచిపెట్టదని హి ందూ ఉత్సవ కమిటీ ఎల్లారెడ్డిపేట హెచ్చరించారు. బుధ వారం పాత బస్టాండ్‌లో రాత్రి బీజేపీ శ్రేణులు క్యాండిల్ ర్యాలీ తీశారు. పాకిస్తాన్ ఉగ్రవాదుల దాడులను సహిం చేది లేదని హెచ్చరించారు. కార్యక్రమంలో సత్యంరెడ్డి, మారవేణి రంజిత్, దాసరిగణేష్,కిరణ్‌నాయక్.పల్లవి ప్రభాకర్‌రెడ్డి, హిందు ఉత్సవ కమిటీ, దేశభక్తులు లం దరు మరణించిన వారికి నివాళి అర్పించారు.పాకిస్తా న్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

# గ్రామ దేవతల విగ్రహ ప్రతిష్టాపన



ప్రజాపక్షం/పాలకుర్తి : పెద్దపల్లి జిల్లా పాలకుర్తి మండలం కన్నాల లోని బోడగుట్టపల్లి, కొత్తపల్లి, నక్కిరెడ్డిపల్లి, రజ్వీకాలనీల్లో గ్రామ దేవతలైన శ్రీభూలక్ష్మి, మహాలక్ష్మి, పోచమ్మ, బొడ్రాయి విగ్రహాల ప్రతిష్టాపన కార్యక్రమాలు బుధవారం ఘనంగా జరిగాయి. కన్నాల ప్యాక్స్ ఛైర్మన్, బసంత్‌నగర్ అల్ట్రాటెక్ సిమెంట్ కర్మాగారం పర్మి నెంట్ యూనియన్ అధ్యక్షుడు, కాంగ్రెస్‌పార్టీ సీనియర్ నాయకుడు బయ్యపు మనోహర్‌రెడ్డి గ్రామ దేవతలను దర్శించుకొని పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు బూడిద కుమార్, పుప్పాల దయానంద్, భూతగడ్డల శ్రీకాంత్, నాగుల వంశీ, భూతగడ్డల తిరు పతి, మోడీ దేవేందర్, గ్రామ కమిటీల సభ్యులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



ప్రజాపక్షం/అంతర్గాం: పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం మూర్మూర్‌లో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఠాకూర్ అయోధ్యసింగ్ బుధవారం ప్రారంభిం చారు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని విక్రయించి ప్రభుత్వం అందించే ప్రయోజనాలు పొందాలని రైతులకు ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఉరిమెట్ల రాజలింగం, కాంగ్రెస్ నాయకులు కొక్కెర రమేష్, జూల లింగయ్య పాల్గొన్నారు.

## మేడేను జయప్రదం చేయండి




ప్రజాపక్షం/గోదావరిఖని : గోదావరిఖని ఐఎఫ్‌టియు కార్యాలయ ంలో 139వ మే డేను జయప్రదం చేయాలని కోరుతూ నాయకులు బుధవారం గోడపత్రికలను ఆవిష్కరించారు. ఐఎఫ్‌టియు రాష్ట్ర అధ్యక్షులు ఐ.కృష్ణ మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం కార్మిక వర్గా లకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలేదన్నారు. న్యాయమైన సమ స్యలు పరిష్కరించాలని కోరిన కార్మికులు, రైతులను అణిచివేయా లని చూస్తున్నదన్నారు. కార్మిక వర్గాన్ని బానిసత్వానికి గురిచేసే లక్ష్యంతో తెచ్చిన లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేయాలని, ఈ విష యమై పోరాటం తీవ్రం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్ టియు జిల్లా అధ్యక్షులు ఈదునూరి నరేష్, ప్రధాన కార్యదర్శి బి.అ శోక్, ఉపాధ్యక్షులు చిలుక శంకర్, జిల్లా నాయకులు ఐ.రాజేషం, కొల్లూరి మల్లేష్, పైడిపల్లి రమేష్, కొండ్ర మొగిలి, ఎడ్ల రవికుమార్, సమ్మెట తిరుపతి, రమేష్, వెంకటస్వామి, దుర్గం పోచయ్య, నారా యణ, ప్రవీణ్, ప్రేమ్‌కుమార్, లక్ష్మి, సుజాతలు పాల్గొన్నారు.

## ఘనంగా ఎల్లమ్మ బోనాల జాతర



ప్రజాపక్షం/గోదావరిఖని గోదావరిఖని పట్టణంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో శ్రీరేణుక ఎల్లమ్మ బోనాల జాతరను ఘనంగా నిర్వ హించారు. గౌడ కుల స్థులు, మహిళలు ఇంటికో బోనం ఎత్తారు. బోనాలతో ఊరేగింపుగా డప్పు చప్పుళ్లతో ప్రధాన చౌరస్తా వరకు చేరుకున్నారు. అమ్మవారికి ప్రత్యే క పూజలు చేశారు. నైవేద్యాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో రామ గుండం ఎమ్మెల్యే మక్కన్‌సింగ్, ఆయన సతీమణి మనాలి ఠాకూర్, గౌడ సంఘాల నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గోదాములలో ధాన్యం లోడ్స్ దించుకోవాలి



ప్రజాపక్షం / ముస్తాబాద్ : ముస్తాబాద్ మండలంలో ప్రభుత్వ కొనుగోలు చేసిన వరి ధాన్యం నామాపూర్ గోదాముకు తరలిస్తే గత నాలుగు రోజుల నుండి ఇప్ప టికి కూడా దిగుమతి చేయడం లేదు. గోదాము దగ్గర దాదాపు 20 నుండి 25 లారీలు వరి ధాన్యపు లోడ్‌తో ఆగి ఉన్న నేపథ్యంలో విషయంపై కేటీఆర్ సేనా రాష్ట్ర అధ్యక్షుడు మెంగని మనోహర్, యూత్ మండల అధ్య క్షుడు శీలం స్వామి గోదాముకు వెళ్లి గోదాము ఇంచార్జీ అధికారి చిట్టి బాబుతో మాట్లాడగా పెద్దపల్లి నుండి హమాలీలు రావాలని వారు వస్తారని అంటు న్నారు. మహిళా గ్రూప్‌ల ద్వారా ధాన్యపు నిర్వహణ జరుపుతున్న ప్రభుత్వం ఒక పక్క నిర్వాహకులను ఇటు రైతులను ఇబ్బంది చేస్తున్న పరిస్థితి ఉన్నది. అధి కారులు ఏ ఊరిలో కొనుగోలు చేసిన ధాన్యం ఆ ఊరి హమాలీలను తీసుకువచ్చి దిగుమతి చేసుకోవాలని చెప్పడంతో వడ్ల కొనుగోలు నిర్వహణ చేస్తున్న నిర్వా హకులు వారిఊరి నుండి హమాలీలను తీసుకుని గోదాముకు వెళ్లడంతో కొనుగోలు జరుగుతున్నటు వంటి సెంటర్లలో కొనుగోలు నిలిచిపోయే పరిస్థితి కన బడుతుంది. ప్రభుత్వం రేపటి వరకు ఆగి ఉన్న లారీలు అన్ని కూడా అన్‌లోడ్ చేయకుంటే ఎల్లుండి రైతులతో కలిసి పెద్ద ఎత్తున నిరసన తెలియజేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో యండి. జహంగీర్, పర్దిపేట వెంక టేష్, దుర్గాప్రసాద్, తుమ్మనపల్లి శేఖర్ చారి, ప్రవీణ్ కుమార్, రాములు, శరత్ తదితరులు పాల్గొన్నారు.

# వేసవి దృష్ట్యా చలివేంద్రం ప్రారంభం

**ప్రజాపక్షం/మల్లాపూర్:** మండలంలోని రాఘవపేట గ్రామంలో డేగా బాయ్స్ యూత్ ఆధ్వర్యంలో బస్టాండ్ ఆవరణలో చలివేంద్రాన్ని బుధవారం ప్రారంభించారు. వేసవి కాలం దృష్టిలో ఉంచుకుని యువత ముందుకు వచ్చి ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాన్ని ప్రారంభించడం సంతోషదాయకమని యూత్ సభ్యులను అభినందించారు. ఈ కార్యక్ర మంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తోట శ్రీనివాస్, నాయకులు బైరి రవికుమార్ యాదవ్, సతీష్, మల్లేష్, గంగాధర్, పెద్దలు యూత్ సభ్యులు హరీష్, శ్రీహరి, రిశ్వంత్, సాయి, పురుషోత్తం, సందీప్, రిశ్వంత్ ఉన్నారు.

# నేడు జగిత్యాలలో ఉచిత బిఎండి క్యాంప్

**ప్రజాపక్షం/జగిత్యాల ప్రతినిధి :** జగిత్యాల జిల్లా కేంద్రం గొల్లపల్లి రోడ్డులో గల ముంబాయి ఆసుపత్రిలో గురువారం ఉదయం 11 గంటలకు బీఎండి ఉచిత వైద్య శిభిరం నిర్వహిస్తున్నామని ప్రముఖ డాక్టర్. విజయ్ కుమార్ రెడ్డి బుధవారం తెలిపారు.ఎముకల బలంగా ఉంటేనేమనిషి ఆరోగ్యంగా ఉన్నట్లేనని డాక్టర్ అన్నారు. ఎముకలు విరిగేంత వరకు వేచి ఉండకుండా ఎముకల ఆరోగ్యం పరీక్షించడానికి బోన్ మినరల్ డేన్సిటి క్యాంప్ పేరిట ఉచిత పరీక్షలు చేస్తామని తెలిపారు.

# పుస్తకంతో మస్తిష్క వికాసం

## సీనియర్ సిటీజేన్స్ ఆధ్వర్యంలో ప్రపంచ పుస్తక దినోత్సవం



**ప్రజాపక్షం/జగిత్యాల ప్రతినిధి :** పుస్తకం మస్తిష్క వికాస సాధనమని సీనియర్ సిటీజేన్స్ రాష్ట్ర కార్యదర్శి హరి ఆశోక్ కుమార్ అన్నారు.బుధవారం తెలంగాణ అల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో ప్రపంచ పుస్తక దినోత్సవం నిర్వహించారు.ఈ సందర్భంగా హరి ఆశోక్ కుమార్ మాట్లాడుతూ ప్రజల్లో పుస్తక పఠనం పట్ల ఆసక్తి కలిగించడం,సాహిత్యం పట్ల అవగాహన కల్పించడం ఈ రోజు ముఖ్య ఉద్దేశ్యం అన్నారు.రచనలపై సంబంధించిన రచయితకు పరిమిత సమయం వరకు ఉండే హక్కే కాపీ రైట్ అని వివరించారు. మారుతున్న పరిస్థితుల వలన మొబైల్ ఫోన్లు ,టీ.వీ.లు,ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలతో ఎక్కువగా సమయం గడపడం వలన పుస్తక పఠనం పట్ల ఆసక్తి తగ్గిందన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సిటీజేన్స్ జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం,రిటైర్డ్ తహశీల్దార్ పి.హన్మంత్ రెడ్డి, పెన్షనర్స్ జిల్లా కార్యదర్శి బొల్లం విజయ్, ఉపాధ్యక్షుడు వెల్ముల ప్రకాశ్ రావు,శ్రావణి సాంస్కృతిక సంస్థ అధ్యక్షుడు దిండిగాల విఠల్, ఎం.డి.యాకూబ్, దేవేందర్ రావు,నారాయణ,సామ సత్యం రావు, జవ్వాజి సత్యప్రకాశ్,కస్తూరి శ్రీమంజరి,గంగం జలజ,సింగం పద్మ,విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



## - పిఎసిఎస్ చైర్మన్ వెంకట మాధవరావు

**ప్రజాపక్షం/గొల్లపల్లి :** వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని పిఎసిఎస్ చైర్మన్ గందె వెంకట మాధవరావు తెలిపారు .జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలంలోని చిల్వాకోడూర్, గోవిందుపల్లి,దమన్నపేట ,ఆత్మకూర్ గ్రామాలలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చందోలి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వారి ధాన్యం కొనుగోలు కేంద్రాలను బుధవారం తాసిల్దార్ వరందన్ తో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో దళారులకు ధాన్యం విక్రయించి నష్టపోవద్దని ,స్థానికంగా ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తీసుకువచ్చి ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర పొందాలని రైతులకు సూచించారు .ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ వెంకట మాధవ రావు ,వైస్ చైర్మన్ రేవెల్ల సత్తయ్య , సీఈఓ హఫీజ్, డైరెక్టర్లు నక్క కొమురయ్య ,నాగయ్య ,నక్క రాజయ్య ,మాజీ సర్పంచ్ కె.వి రవీందర్ ,తొట్ల లక్ష్మీ రాజం , కాంపల్లి హన్మాండ్లు ,తిరుపతి గౌడ్, రైతులు, పాల్గొన్నారు.

# జిల్లా ప్రధాన న్యాయమూర్తిని మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా ఎస్పీ



**ప్రజాపక్షం/ రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :** రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జి నీరజను బుధవారం కోర్టు ప్రాంగణంలో మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేసిన జిల్లా ఎస్పీ మహేష్ బిగితే. ఇరువురు అధికారులు పెండింగ్‌లో ఉన్న కేసుల వివ రాలతో పాటు ఎక్కువ సంఖ్యలో కేసుల పరిష్కరించి నేరస్తులకు శిక్షలు పడే దిశగా కృషి చేయాలని మాట్లాడారు.

# ఎఐటీయుసి రాష్ట్రకార్యదర్శిగా కడారి రాములు

**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :** ఈనెల 21,22 వ తేదిలలో శంషాబాద్‌లో నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర బిల్డింగ్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ 4వ మహాసభల్లో రాజన్న సిరిసిల్ల జిల్లాకు చెందిన కడారి రాములనురాష్ట్ర కార్యదర్శిగా, బొల్లె బాబు, గాజుల పోశెట్టి లను రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా నియమించడం పట్ల జిల్లా ఏఐటియూసి పక్షాన హర్షం వ్యక్తం చేస్తూ జిల్లా అధ్యక్షుడు అజ్జ వేణు ఆధ్వర్యంలో వీరికి ఏఐటియూసి జిల్లాకార్యాలయంలో పూల మాలలు వేసి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మీసం లక్ష్మ ణ్, దుంద్రపెల్లి రవీందర్, కే.వి అనసూయ, చేరాల రవి, కోడం ప్రమీల తదితరులుపాల్గొన్నారు.

# హర్వెస్టర్ ను ఢీకొట్టిన ఇన్నోవా కారు..

## - త్రుటిలో తప్పిన ప్రమాదం



**ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట:** మండలంలోని కేంద్రంలో మంగళవారం రాత్రి సిరిసిల్లా కామారెడ్డి ప్రధాన రహదారిపై సిరిసిల్లా వైపు వెళుతున్న ఏపి 36ఎన్ 5355 నంబర్ గల హర్వెస్టర్‌ను వెనుక భాగంలో ఉన్న బాడిని అజాగ్రత్తతో వేగంగా టీఎస్ 04 ఇడబ్ల్యూ 3999 నంబర్ గల హర్వెస్టర్ ఇన్నోవా వాహనం బలంగా ఢీకొట్టిన కారణంగా పెద్దపల్లి మండలం రాగాపూర్‌కు చెందిన ఏను గుల సదయ్య హర్వెస్టర్ యజమాని ఇన్నోవా నడిపిన ఎల్లారెడ్డిపేట గ్రామానికి మేగరాజుపై ఎల్లారెడ్డిపేట పోలీసులు కేసు నమోదు చేసినట్లుగా ఎస్సై రమాకాంత్ తెలిపారు.పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మద్యం మత్తులో ఉన్నట్లు స్థానికులు ఆరోపించారు. ఇన్నోవా వాహనంను అతివేగంగా నడిపి హర్వెస్టర్‌ను డీకొనడంతో పాటు రోడ్డు పక్కన పార్కింగ్ చేసిన బైకును సైతం ఢీకొట్టగా అక్కడే ఉన్న ఓ ముగ్గురు వ్యక్తులు చాకచక్యంగా తప్పించుకోవడం ప్రాణపాయంతో బయటపడ్డారు.

# విద్యార్థులు చదువులో పోటీతత్వాన్ని అలవర్చుకోవాలి

## మాజీ ఎంపిటిసి గోవిందుల లావణ్య-జలపతి




**ప్రజాపక్షం/గొల్లపల్లి :** జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలంలోని లక్ష్మీ పూర్ గ్రామం లోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో నిర్వహించిన ఏడవ తరగతి విద్యార్థిని విద్యార్థుల వీడ్కోలు సమావేశానికి ముఖ్య అతిథిగా మాజీ ఎంపీటీసీ గోవిందుల లావణ్యజలపతి పాల్గొని ఒకటవ తరగతి నుండి ఏడవ తరగతి వరకు చదువులో ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థుల కు అభినందనలు తెలియజేసి అనంతరం వారికి షీల్డ్ మెమోంటోలు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు చదువులో పోటీ తత్వాన్ని అలవరుచుకోవాలని విద్యార్థులు ప్రాథమిక స్థాయిలో ఎంత గొప్పగా చదివితే భవిష్యత్తు లో ఎంతో గొప్పగా ఎదుగుతారు అన్నారు. మనిషి ఎదుగుదల లో విద్య కీలక భూమిక పోషిస్తుంది కావున విద్యార్థినీ విద్యార్థులు బావిష త్తులో చదువులో గొప్ప గొప్ప విజయాలు సాధించాలని వారు కోరారు. ఇట్టి కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పూర్ణ చందర్, ఉపాధ్యాయులు రమేష్, దుర్గదేవి ,గాయత్రి, శ్రీలత, రుహిణ, నాయకులు బలిజ పెల్లి గంగారెడ్డి గ్రామస్తులు పాల్గొన్నారు.

# కంప్యూటర్ బహుకరణ



**ప్రజాపక్షం /ధర్మపురి :** జగిత్యాల జిల్లా ధర్మపురి మండలం దోనూర్ గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల కు సింగపూర్‌లో సాఫ్ట్‌వేర్ నిపుణుడిగా ఉద్యోగం చేస్తున్న గ్రామానికి చెందిన ఇంజనీర్ మందపల్లి రమేస్ దంపతులు బుధవారం కంప్యూటర్‌ను అందజేశారు. పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు అర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ కృత్రిమ మేధస్సు బోధన కోసం కంప్యూటర్‌ను అందించినట్లు దాత రమేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు కే. స్వప్న ప్రియ, ఉపాధ్యాయులు కాశెట్టి రమేష్, పి. సాయి, దివ్య, కే. రజిత, విద్యార్థులు పాల్గొన్నారు.

# నిందితులు తప్పించుకోలేరు

## జగిత్యాల రూరల్ ఎస్.ఐ సధాకర్

**ప్రజాపక్షం /జగిత్యాల రూరల్ :** జగిత్యాల రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బాలపల్లి, జాబితాపూర్ గ్రామాల్లోని కొత్త రాజరాజేశ్వర స్వామి, లలిత పరమేశ్వరి ఆలయంలలో 2024 సంవత్సరం అక్టోబర్ నెలలో ఎవరో గుర్తుతెలియని వ్యక్తి ఆలయానికి సంబంధించిన నగలు ఇతర వస్తువులు దొంగలించారు.అని ఆలయ పూజారులు జగిత్యాల రూరల్ పోలీసులకు ఫిర్యాదు చేయడం జరిగింది. కేసు నమోదు చేసి దర్యాప్తు చేసిన మొదలు పెట్టిన జగిత్యాల రూరల్ ఎస్.ఐ సధాకర్ తన సిబ్బ ందితో కలిసి దొంగతనాలు చేసిన నిందితుడు వడ్లూరి నాగరాజు, వయస్సు 32 సం తాటిపల్లి గ్రామానికి చెందిన వ్యక్తిని అరెస్ట్ చేసి కోర్టులో హాజరు పరచడం జరిగింది. కోర్టు కానిస్టేబుల్ రామకృష్ణ సాక్షులను ప్రవేశపెట్టగా పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎం.రజిని తమ వాదన వినిపించగా నేరం రుజువు కావడంతో నిందితుడికి 4 నెలల, 11 రోజులు జైలు శిక్ష, 400 రూపాయల జరిమానా విధిస్తూ జడ్జి శ్రీనిజ కొహిర్కర్ తీర్పునిచ్చారు.

# ఆలయ కమిటీ నూతన పాలకవర్గ సభ్యుల ప్రమాణ స్వీకారం



**ప్రజాపక్షం/ఇబ్రహీంపట్నం :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం గోదావరి శివారు వద్ద ఉన్న ఎండోమెంట్ గంగా మాతా ఆలయ చైర్మన్‌గా నాచుపల్లి రాజ్ కుమార్ ఎండోమెంట్ సభ్యులు భాగ్యలక్ష్మి, గుజ్జుల శ్రీనివాస్, చిరుకూరి నడిపి రాజన్న, సేర గంగాధర్‌లను దేవాదాయ శాఖ నియమించింది. ఈ సందర్భంగా ఆలయ ఆవరణలో ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ విక్రం ఆధ్వర్యంలో బుధవారం ఆలయకమిటీ సభ్యుల చేత ఆయన ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ మేరకు ఆలయ కమిటీ చైర్మన్‌గా నియమితులైన నాచుపల్లి రాజ్ కుమార్ మాట్లాడుతూ ఈ నియామక అవకాశాన్ని కల్పించిన నియోజకవర్గ ఇంచార్జీ జువ్వాడి నర్సింగరావు, జువ్వాడి కృష్ణారావులకు రాజ్ కుమార్‌తో పాటు పాలకవర్గ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. జువ్వాడి బ్రదర్స్ సహకారంతో ఆలయ అభివృద్ధి తమ పాలకవర్గం అహర్నిషలు కృషి చేస్తుందని రాజ్ కుమార్ తెలిపారు. తమ పాలకవర్గం ఏర్పాట్లు ప్రత్యక్షంగా పరోక్షంగా సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గూడ శ్రీకాంత్ రెడ్డి, మార్కెట్ చైర్మన్ బోరిగం రాజు, వైస్ చైర్మన్ ఎలాల వెంకట్ రెడ్డి, మాజీ ఎంపిపి నేరేళ్ల దేవేందర్, మాజీ సర్పంచులు నర్సక్క, చిన్న రాజన్న, దాసరి చిన్న రాజన్న, బట్టు శేఖర్, బెల్లాల రమేష్, పంచాయతీ కార్యదర్శి మనోజ్, అక్కినపల్లి శంకర్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు దూదిగం గంగాధర్, నాయకులు వాల్గొట్ నరేష్, పూజారి ఓంకార్ శర్మ, మద్దుల గంగారెడ్డి, సెక్రటరీ శివకేశవులు, సెక్రటరీ రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్మికులకు పారిశుద్ధ్య కిట్లు అందజేత



**ప్రజాపక్షం/ధర్మపురి:** జిల్లా ధర్మపురి మున్సిపల్ పారిశుధ్య కార్మికులకు బుధవారం పుర కమిషనర్ కే. రాజశేఖర్ శానిటేషన్ కిట్లను పంపిణీ చేశారు. కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో శానిటేషన్ పరికరాలు అయిన తట్టలు, పారలు, చీపుర్లు, గ్లౌజులతో కూడిని పిపిఈ కిట్లను సిబ్బందికి కమిషనర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ బాలే గంగాధర్, సానిటరీ ఇన్స్పెక్టర్ చిట్యాల గంగాధర్, సిబ్బంది పాల్గొన్నారు.

## బొలెరో : బైక్ ఢీ

ద్విచక్ర వాహనదారుడికి తీవ్ర గాయాలు



ప్రజాపక్షం/ చింతలమానేపల్లి : కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా, చింతలమానేపల్లి మండలం డబ్బా ఎక్స్ రోడ్ వద్ద బుధవారం ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. చంద్రపల్లి నుండి కౌటాలకు ద్విచక్ర వాహనంపై (ఏపి01ఎడి8962) వెళ్తున్న నవీన్ (22)ను ఎదురుగా వస్తున్న బొలెరో వాహనం (టిఎస్02యుడి 2549) ఢీకొనడంతో నవీన్‌కు కాలు విరిగింది. అతనితో పాటు ప్రయాణిస్తున్న పున్నం (17)కు తీవ్ర గాయాలయ్యాయి. బొలెరో వాహనం నడుపుతున్న డ్రైవర్ మద్యం మత్తులో ఉండటం వల్లే ఈ ప్రమాదం జరిగిందని స్థానికులు భావిస్తున్నారు. సమాచారం అందుకున్న చింతలమానేపల్లి పోలీసులు వెంటనే సంఘటన స్థలానికి చేరుకొని క్షతగాత్రులను మెరుగైన వైద్యం కోసం ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## విద్యార్థులకు ఆర్థిక అక్షరాస్యత, పొదుపుపై అవగాహన అవసరం

ప్రజాపక్షం / తిర్యాణి : తిర్యాణి ఆర్‌బిఐ విడిఎస్ ఆర్థిక అక్షరాస్యత కేంద్రం ఆధ్వర్యంలో బుధవారం స్థానిక జెడ్‌పిఎస్‌ఎస్ పాఠశాల విద్యార్థులకు ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అక్షరాస్యత కేంద్రం సిసి రాజశేఖర్ మాట్లాడుతూ విద్యార్థులు చిన్నప్పటి నుంచే పొదుపు అలవాటు చేసుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరూ ఆర్థిక అక్షరాస్యత కలిగి ఉండాలని, ఎంత డబ్బు సంపాదించినా దానిని ఎలా ఉపయోగించాలి, ఎలా ఖర్చు చేయాలి అనే విషయాలపై అవగాహన లేకపోతే ఆర్థికంగా స్థిరపడలేరని అన్నారు. అనంతరం 98 మంది విద్యార్థులకు బ్యాంకు ఖాతా పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు అంజయ్య, విడిఎస్ ఆర్థిక అక్షరాస్యత కేంద్రం కౌన్సిలర్లు వనజ రాణి, శ్రీకాంత్, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఆర్థిక విషయాలపై అవగాహన కలిగి ఉండటం భవిష్యత్తులో విద్యార్థులకు ఎంతో ఉపయోగపడుతుందని వక్తలు అభిప్రాయపడ్డారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రంలో అక్రమాలు

### రాజకీయ అండతో దోపిడీ, రైతుల కన్నీళ్లు!



ప్రజాపక్షం/దండేపల్లి : దండేపల్లి మండలం వెల్గనూర్ గ్రామంలోని ఐకెపి వరి ధాన్యం కొనుగోలు కేంద్రం అక్రమాలకు అడ్డాగా మారిందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రాజకీయ అండదండలతో కొందరు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ సాధారణ రైతులకు కష్టాలు తెచ్చిపెడుతున్నారని బుధవారం రైతులు ఒక్కటై ఐకెపి సిసి కొమురవెల్లిని నిలదీశారు. తమ కష్టాన్ని దోచుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేస్తూ రైతులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పంటను కొనడంలో సీరియల్ పద్ధతి పాటించడం లేదని, రాజకీయ పలుకుబడి ఉన్నవారి ధాన్యాన్ని వెంటనే తూకం వేస్తున్నారని ఆరోపించారు. రోజుల తరబడి ఇక్కడ పడిగాపులు కాయాల్సి వస్తోందని, మండుటెండలో ధాన్యం కాపలా కాస్తున్నాం అంటూ తమ గోడును వెళ్లబోసుకున్నారు. అంతేకాకుండా ప్రతి బస్తాకు ఏకంగా రెండు కిలోల వరకు అదనంగా తూకం వేస్తున్నారని, నిర్వాహకులకు నచ్చిన రైతుల కల్లాలకే వెళ్లి తూకం వేస్తున్నారని రైతులు ఆరోపించారు. ఈ దారుణాలపై ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి కొనుగోలు ప్రక్రియను గాడిలో పెట్టాలని రైతులు ముక్తకంఠంతో డిమాండ్ చేశారు. ఈ ఆరోపణలపై ఐకెపి సిసి కొమురవెల్లి వివరణ ఇస్తూ, తమ వద్ద నాలుగు తూకం యంత్రాలు ఉన్న మాట వాస్తవమేనని, అయితే సరైన సంఖ్యలో హమాలీలు లేకపోవడం వల్ల కొంత ఆలస్యం జరుగుతోందని తెలిపారు. గురువారం నుంచి అదనంగా హమాలీలు వస్తారని, మరో నాలుగు తూకం యంత్రాలు ఏర్పాటు చేసి కొనుగోలు వేగవంతం చేస్తామని ఆయన హామీ ఇచ్చారు.

## ధాన్యం కొనుగోళ్లలో కాంగ్రెస్ దోపిడీ..

# బస్తాకు 2 కేజీలు అదనంగా తూకం



ప్రజాపక్షం/లక్షెట్టిపేట్ : మంచిర్యాల జిల్లాలోని లక్షెట్టిపేట్ మండలం కొత్తూరు గ్రామంలోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బిజెపి సీనియర్ నాయకులు రఘునాథ్ వెరబెల్లి స్థానిక బిజెపి శ్రేణులతో కలిసి సందర్శించారు. వడ్ల కొనుగోలు విధానాన్ని పరిశీలించి, రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రఘునాథ్ వెరబెల్లి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి కోతలు లేకుండా వరి ధాన్యం కొనుగోలు చేస్తున్నామని చెబుతున్నప్పటికీ, కొనుగోలు కేంద్రాల్లో మాత్రం ప్రతి 40 కిలోల బస్తాకు 2 కిలోలు అదనంగా తూకం వేసి, రైతులు కష్టపడి పండించిన ధాన్యాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం దోచుకుంటోందని ఆరోపించారు. ఈ విషయంపై ఇటీవల జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లగా, వారు స్వయంగా కొనుగోలు కేంద్రాలను సందర్శించి అదనంగా తూకం వేయవద్దని ఆదేశించినప్పటికీ, కలెక్టర్ మాటలను లెక్కచేయకుండా 2 కిలోలు అదనంగా తూకం వేస్తున్నారని విమర్శించారు. రైతులు పండించిన ధాన్యానికి తూర్పార పట్టడం అవసరం లేనప్పటికీ, రైతులను ఇబ్బందులకు గురిచేస్తూ తూర్పార పట్టించడం సరికాదని అన్నారు. ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే రైతులకు రశీదు ఇవ్వాలని, ఎలాంటి కోతలు లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాగిరెడ్డి హేమంత్ రెడ్డి, పెద్దపల్లి పురుషోత్తం, మాధవరపు వెంకట రమణ రావు, గుండా ప్రభాకర్, తగరపు గంగన్న, వీరమల్ల హరి గోపాల్, రాజా గురువయ్య, ముష్కం గంగన్న, చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

# దేశ రక్షణకు ఎంపిక కావడం గర్వకారణం

### మార్కెట్ కమిటీ చైర్మన్ విశ్వనాథ్ రావు




ప్రజాపక్షం/జైనూర్: మారుమూల గిరిజన ప్రాంతమైన జైనూర్ మండలం నుండి ఒక యువకుడు దేశ సేవ కోసం ఆర్మీలో ఎంపిక కావడం ఎంతో సంతోషకరమని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కుడిమెత విశ్వనాథ్ రావు అన్నారు. బుధవారం జైనూర్ మండల కేంద్రంలోని కేరళ గ్రామర్ పాఠశాలలో ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా విశ్వనాథ్ రావు మాట్లాడుతూ కేరళ గ్రామర్ పాఠశాల పూర్వ విద్యార్థి శివప్రసాద్ ఆర్మీలో ఉద్యోగం సాధించడం అభినందనీయమని కొనియాడారు. శివప్రసాద్‌ను, అతని తల్లిదండ్రులను శాలువాతో సత్కరించారు. కేరళ గ్రామర్ పాఠశాల పూర్వ విద్యార్థులు ఎంబిబిఎస్, ఇంజనీరింగ్, న్యాయశాఖ, పోలీసు శాఖ వంటి వివిధ రంగాల్లో ఉన్నత స్థానాలు సాధించడంతో పాటు ఉన్నత విద్యలోనూ రాణించడం గర్వకారణమని ఆయన పేర్కొన్నారు. విద్యా సంవత్సరం ముగుస్తున్న సందర్భంగా పాఠశాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఆయన ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ జ్ఞానేశ్వర్, మండల మాజీ కోఆప్షన్ సభ్యుడు ఫెరోజ్ ఖాన్, వంజారి సంఘం రాష్ట్ర నాయకులు డాక్టర్ గోపీనాథ్ గిత్తే, నాయకులు కొట్నాక్ దౌలత్ రావు, పేందూరు ప్రకాష్, షేక్ హైదర్, పాఠశాల కరస్పాండెంట్ షేక్ జమీల్, ప్రిన్సిపాల్ షేక్ అఖిల్, డైరెక్టర్ రిజ్వానా కౌసర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మే డే గోడపత్రాల ఆవిష్కరణ




ప్రజాపక్షం/మంచిర్యాల టౌన్ : మే 1న జరుపబడే 139వ మే డేను పురస్కరించుకొని తెలంగాణ మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మిక సంఘం ఆధ్వర్యంలో బుధవారం మంచిర్యాల నగరపాలక సంస్థ ఆవరణలో మే డే గోడపత్రాలను ఆవిష్కరించారు. అలాగే, మే డే సందర్భంగా మంచిర్యాల నగరపాలక సంస్థ ఆవరణలో బహిరంగ సభ నిర్వహించబడుతుందని వారు తెలిపారు. ఈ సభకు రాష్ట్ర నాయకులు, స్థానిక నాయకులు హాజరవుతారని పేర్కొంటూ, ఉమ్మడి అదిలాబాద్ జిల్లాలోని కాంట్రాక్ట్ కార్మికులందరూ అధిక సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మిక సంఘం గౌరవ అధ్యక్షులు దేవి సత్యం, నాయకులు గోపాల్, వెంకటి, కోకిల శ్రీనివాస్, బి. రత్నం, మల్లేష్, సత్తయ్య, రాజేందర్, శ్రీను, రాజయ్య, నవీన్, నరసయ్య, లింగయ్య, బి. సురేష్, నవీన్ పాల్గొన్నారు.

## అలరించిన సాధనసూరుల విన్యాసాలు

### మూఢనమ్మకాలపై అవగాహన



ప్రజాపక్షం/ ఆసిఫాబాద్ : పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా కేంద్రంలోని బజారు వాడి, పొట్టి శ్రీరాములు చౌక్ వద్ద ఏర్పాటు చేసిన సాధన సూరుల విన్యాసాలు ప్రజలను విశేషంగా ఆకట్టుకున్నాయి. కరీంనగర్ జిల్లా చెల్పూరు గ్రామానికి చెందిన చింతకింది సుదర్శన్ బృందం ఈ విన్యాసాలు ప్రదర్శించింది. ఈ సందర్భంగా చింతకింది సుదర్శన్ మాట్లాడుతూ సమాజంలో నెలకొన్న మూఢ నమ్మకాలపై అవగాహన కల్పించడమే తమ కులవృత్తి అని తెలిపారు. తాము చేస్తున్న విన్యాసాలు ఎలాంటి మాయాజాలం కాదని, ఇది ఒక విద్య అని ఆయన స్పష్టం చేశారు. తమ తాతల కాలం నుండి ఈ విద్యను నమ్ముకొని జీవనం సాగిస్తున్నట్లు ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం నాయకులు పాల్గొన్నారు. సాధన సూరుల నైపుణ్యానికి, వారి సందేశానికి ప్రజలు హర్షాతిరేకాలు తెలిపారు.

## రాజీవ్ యువ వికాస పథకం దరఖాస్తుల పరిశీలన

ప్రజాపక్షం/ ఆసిఫాబాద్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన రాజీవ్ యువ వికాస పథకానికి ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనారిటీ, ఇబిసి అభ్యర్థులు దరఖాస్తుల పరిశీలన కోసం నిర్వహించే మండల స్థాయి కమిటీకి హాజరుకావాలని ఎంపిడిఓ శ్రీనివాస్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 28 నుంచి మే 8 వరకు ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు జిల్లా కేంద్రంలోని స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో మండలంలోని గ్రామ పంచాయతీల వారీగా రాజీవ్ యువ వికాసం కమిటీ అధికారులచే అభ్యర్థుల దరఖాస్తుల పరిశీలన, ఎంపిక ఉంటుందని ఆయన పేర్కొన్నారు. అర్హులైన అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## కొనుగోలు కేంద్రాలను వినియోగించుకోవాలి



ప్రజాపక్షం/కుంటాల : ప్రభుత్వం రైతుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు వినియోగించుకోవాలని ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ కోరారు.బుధవారం మండలంలోని అందకూర్ గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం,మార్క్ ఫెడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జొన్న, వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే రామారావు పటేల్ ప్రారంభించారు. అంబకంటి గ్రామంలో జొన్న కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఫ్యాక్స్ చైర్మన్ సట్ల గజ్జరాం, మాజీ ఎంపిపి అప్పా గజ్జరాం, మాజీ ఎంపిటిసి సు ధాకర్, నాయకులు పిప్పెర వెంగల్ రావు, జి.వి. రమణ రావు, బిఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు గాజ శ్రీనివాస్, శేఖర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# నేటి సమావేశం విజయవంతం చేయాలి



ప్రజాపక్షం/నిర్మల్ రూరల్ : గురువారం నిర్మల్ జిల్లా కేంద్రంలోని ఆమ్ ఆద్మీ పార్టీ కార్యాలయంలో నిర్వహించే పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని విజయవంతం చేయాలని పార్టీ జిల్లా కన్వీనర్ సయ్యద్ హైదర్ అన్నారు. బుధవారం పార్టీ కార్యాలయంలో పత్రికా సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ఇన్చార్జి కన్వీనర్ సుధాకర్, ఇతర రాష్ట్ర నాయకులు రాష్ట్రంలో జరగబోయే స్థానిక ఎన్నికలలో నిర్మల్ జిల్లా వ్యాప్తంగా అనేక చోట్ల పోటీ నిర్వహించడం జరుగుతుందని,దీనికి సంబంధించి సలహాలు సూచనలు,అనుసరించాల్సిన వ్యూహాలను చర్చించడానికి నిర్మల్ రావడం జరుగుతుందని తెలిపారు.ఈ సమావేశం ద్వారా పార్టీ శ్రేణులకు అవసరమైన మార్గదర్శకాలు ప్రణాళికపై చర్చ జరుగుతుందని కార్యకర్తలు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు.

## 6277 మంది ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల క్రమబద్ధీకరణ

### జిల్లా అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్

ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ : జిల్లాలో మొత్తం ఇప్పటివరకు 6277 మంది ఎల్ ఆర్ఎస్ దరఖాస్తుదారులు క్రమబద్ధీకర ణకు రుసుము చెల్లించారని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో 44 వేల 602 ఎల్ఆర్ఎస్ దరఖా స్తులు వచ్చాయని, ఇందులో ఆమోదం పొందిన దరఖాస్తుదారులు 6277 మంది రిజిస్ట్రేషన్ రుసుమును చెల్లించి తమ దర ఖాస్తులను క్రమబద్ధీకరించుకున్నారని తెలి పారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఎక్కువ మొత్తంలో రుసుములు చెల్లించిన వారిలో ఐదుగురిని ఎంపిక చేసి సంబం ధిత అధికారులతో కలిసి రేపు మధ్యాహ్నం 3 గంటలకి కలెక్టరేట్‌లో సన్మానించ నిర్ణయించామని అదనపు కలె క్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

## ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు తీసుకోవాలి

ప్రజాపక్షం/దిలావర్పూర్ : వేసవికాలం వడదెబ్బ తగలకుండా ప్రతి ఒక్కరు తగు జాగ్రత్తలు తీసుకోవాలని కమ్యూనిటీ ఆరోగ్య అధికారి రాజేశ్వర్ సూచిం చారు.బుధవారం దిలావర్పూర్ తండా సమీపంలోని వ్యవసాయ క్షేత్రంలో మండుటెండలో పనిచేస్తున్న వ్యవసాయ కూలీలకు వడదెబ్బ నుండి కపాడుకోవడా నికి తీసుకోవలసిన జాగ్రత్తలను, వారి ద్రావణం ఆవశ్యకత వివరించారు. వడదె బ్బకు గురి అయితే వెంటనే చల్లని ప్రదే శంలో బాధితుడిని పడుకొబెట్టి గాలి తగి లేట్లు జాగ్రత వహించాలని,హూఆర్ఎస్ ద్రావణాన్ని తాగిస్తూ ఉండాలని అన్నారు. వెంటనే 108 అంబులెన్స్ కు సమాచారం ఇవ్వాలని సూచించారు. ఎండలో పని చేస్తున్నప్పుడు తలకు రుమాలు కట్టుకొని, మీరు ఎక్కువగా తీసుకోవాలని తెలిపారు. అనంతరం రైతులకు ఓఆర్ఎస్ పోట్లా లను పంపిణీ చేశారు.

## చాలా బాధాకరం

### ఉగ్రవాద దాడిని ఖండించిన బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఎంబడి.చంద్రశేఖర్



ప్రజాపక్షం/నిర్మల్ రూరల్ : నిన్న కాశ్మీర్ పర్యాట కులపై ఉగ్రవా దులు దాడి చేసి అమాయక ప్రజల ప్రాణాలు తీయ డం చాలా బాధ కరం అని నిర్మల్ జిల్లా బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఎంబడి చంద్రశేఖర్ ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం ఆయన ఒక పత్రిక ప్రకటన విడుదల చేస్తూ అమాయక ప్రజల ప్రాణాలను పొట్ట నపెట్టుకున్న ఉగ్రవాదులను నడ్డి రోడ్డుపై ఉరి తీయాలని అన్నారు. కాల్పుల్లో మర ణించిన వారికి సంతాపం తెలుపుతూ వారు కుటుంబాలకు సానుభూతి వ్యక్తం చేశారు.

## చదువుతో పాటు మానవత్వ విలువలు పెంచుకోవాలి

### ఎస్సై శ్రావణి



ప్రజాపక్షం/ఖానాపూర్ : విద్యార్థులు చదువుతో పాటు మానవత్వ విలువలు పెంచుకోవాలని, అందుకు తల్లిదం డ్రులు, టీచర్లు కృషి చేయాలని ఖానాపూర్ ఎస్ఐ శ్రావణి అన్నారు. ఖానాపూర్ మండలం మస్కాపూర్ హైస్కూల్‌లో బుధవారం జరిగిన కార్యక్రమంలో పాల్గొని ఆమె మాట్లా డారు. బాల్య దశనుండే పిల్లలు ఒక ఉన్నత లక్ష్యాన్ని నిర్దే శించుకుని పట్టుదలతో కృషి చేస్తే భవిష్యత్తులో సమాజంలో ఉన్నత స్థానాల్లో నిలుస్తారని వెల్లడించారు. ఒక ప్రభుత్వ పాఠశాలలో పిల్లలు పాఠశాల భద్రత కోసం 15 సిసి కెమె రాలు ఏర్పాటు చేసి విద్యను అందిస్తున్న ప్రధానోపాధ్యా యులు, టీచర్లను అభినందిస్తున్నానని ప్రశంసించారు. ప్రధానోపాధ్యాయులు బోనగిరి నరేందర్ రావు మాట్లా డుతూ సెలవుల్లో ఇంటివద్ద పిల్లల ప్రవర్తనను తల్లిదం డ్రులు కనిపెట్టి ఉండాలని, సాధ్యమైనంత వరకు సెల్‌ఫోన్ లకు పిల్లలను దూరంగా ఉంచాలని కోరారు. అంతకు ముందు 6 నుండి 9 తరగతుల 11 సెక్షన్లలో మార్కులు ఎక్కువ సాధించిన 11 మంది విద్యార్థుల తల్లిదండ్రులకు ఎస్ఐ శాలువ కప్పి సన్మానించారు. పాఠశాల పూర్వ విద్యార్థి గొర్ల సాయిప్రసాద్ వారం క్రితం యాక్సిడెంట్‌కు గురై ఆసుపత్రి చికిత్స పొందుతున్నందున ఆయన ఖర్చుల కోసం విద్యార్థులు జమ చేసిన 11వేల రూపాయలను విద్యార్థుల తరుపున ప్రధానోపాధ్యాయులకు అంజేశారు. ఈ సందర్భంగా ఆమె విద్యార్థులకు అభినందించారు. తర్వాత సిసి కెమెరాల పనితీరును 4 గురు కమిటీ టీచర్లకు ఆమె వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యా యులు బోనగిరి నరేందర్‌రావు, కుర్ర శేఖర్, వెన్నం అంజయ్య, జాడి శ్రీనివాస్, తొంటి శంకర్, షేక్ ఇమ్రాన్, దీప్తి, సయ్యద్ ఫరూజ్ అహ్మద్, కిషన్ ప్రసాద్, విజయ్, షఫీ,రవి, చందన, లక్ష్మణ్‌రావు స్వప్న, గంగాధర్, రమేష్, సృజన, ఝన్సీరాణి పాల్గొన్నారు.

## బిసి కులాల ఐక్యవేదిక జిల్లా కార్యవర్గ ఎన్నిక



ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ : బుధవారం నిర్మల్ జిల్లా కేంద్రంలోని విశ్రాంత ప్రభుత్వ ఉద్యోగుల సంఘ భవ నంలో నిర్మల్ జిల్లా బీసీ కులాల సంఘాల సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి ఎంసీ లింగన్న అధ్యక్షత వహించారు. జిల్లా కేంద్రంలో మహాత్మ జ్యోతిబా, పూలే, సావిత్రిబాయి పూలే దంపతుల విగ్రహాలను ప్రతిష్టించడం, నిర్మల్ జిల్లా కేంద్రంలో బీసీ భవన్ కొరకు స్థల సేక రణ,భవన నిర్మాణం, బీసీ కులస్తులకు ఆర్థిక సామాజిక రాజకీయ రంగాలలో అభివృద్ధి కోసం కృషి చేయడానికి ఏర్పాటు చేసినట్లు ఎంసీ లింగన్న తెలిపారు.అనంతరం జిల్లా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.జిల్లా అధ్యక్షు డుగా అనుముల భాస్కర్,కార్యనిర్వాహన అధ్యక్షుడుగా మనోజ్ యాదవ్,కోశాధికారిగా గంగాధర్,అదనపు కార్య దర్శిగా యాటకారి సాయన్న, ఉపాధ్యక్షుడిగా నిమ్మ గణేష్, సముద్రాల వెంకటి, కొండాపురం ప్రభాకర్,పిండి శ్రీనివాస్, ఎం.రాజేశ్వర్, కార్యదర్శులుగా మారుగొండ నరేందర్, సుంకరి సాయి, అకోజీ కిషన్, గణేష్, రమేష్, న్యాయ సలహాదారులుగా దోమకొండ రాజశేఖర్, అర్చన, రమణ గౌడ్, మీడియా కార్యదర్శిగా పూసాల పోశెట్టి, సంయుక్త కార్యదర్శిగా నరసయ్య,రాజేందర్ గౌడ్, సిరి కొండ శ్రీనివాస్, ప్రచార కార్యదర్శులుగా రాసం శ్రీధర్, కోటగిరి శ్రీధర్, కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకు న్నారు. గౌరవ సలహాదారులుగా గంగ్రత్ ఈశ్వర్, అప్పల గణేష్ చక్రవర్తి, సత్యనారాయణ గౌడ్, రావుల రామ్మోహ్, పూదరి నరహరి, డాక్టర్ సుభాష్, అయ్యన్న గారి భూమయ్య, చిలుక రమణ, ఎంబడి రాజేశ్వర్, ఆకుల సుదర్శన్, పున్నం నారాయణ గౌడ్ లను నియమించినట్లు వారు తెలిపారు. అనంతరం ఎన్నికైన సభ్యులను శాలువా పూలమాలలతో ఘనంగా సన్మానిం చారు.

## అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా బిజెపి ప్రభుత్వం



ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ : అంబేద్కర్ ఆశయాలకు అను గుణంగా బిజెపి పార్టీ మోడీ ప్రభుత్వం ముందుకు వెళుతుం దని ముధోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్ అన్నారు.బుధ వారం నిర్మల్ పట్టణంలోని బిజెపి పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు రితేష్ రాథోడ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకల సందర్భంగా సెమినార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యాక్రమానికి హాజరైన ఎమ్మెల్యే మాట్లా డుతూ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ను అడుగడుగున అవమా నించిన కాంగ్రెస్ పార్టీ వారి జయంతి ఉత్సవాలను పండు గల నిర్వహించాలంటూ ఆదేశించడం హాస్యాస్పదమని అన్నారు.శ్యాంప్రసాద్ ముఖర్జీ, పండిత్ దీన్ దయాల్ ఆలో చన విధానాన్ని బలపరిచిన అంబేద్కర్ కు చరిత్రలో సము చిత స్థానం కల్పించడమే లక్ష్యంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రభుత్వం పంచతీర్థాలను ఏర్పాటు చేసిందనానరు. వారి ఆశయాలకు అనుగుణంగా మహిళా రిజర్వేషన్లు, ఆర్టికల్ 370 రద్దు, దళిత గిరిజన బిడ్డలకు రాష్ట్రపతి పద వులు దక్కేలా చేసిందన్నారు. డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విష యంలో కాంగ్రెస్ పార్టీ తీరు చంపినోడే సంతాప సభ పెట్టి నట్లు ఉందని విమర్శించారు. భారత ఇవ్వకంపడా ఎన్ని కల్లో ఓడించి అడుగడుగున అవమానించి చివరకు పార్థివ దేహాన్ని ఢిల్లీలో కరణం చేయనివ్వని చరిత్ర కాంగ్రెస్ పార్టీది అని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు లక్ష్మీ నరసయ్య, రావుల రామ్మోహ్, జిల్లా ప్రధాన కార్యదర్శి రాజు, జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షుడు రాచకొండ సాగర్, అలివేలు మంగ, జిల్లా కన్వీనర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## పర్యాటకులపై ఉగ్రదాడి పిరికిపంద చర్య

### భూక్యా జాన్సన్ నాయక్



ప్రజాపక్షం/ఖానాపూర్ : జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గాంలో నిన్న జరిగిన ఉగ్రవాద దాడిని పిరికిపంద చర్య అని బీఆర్ఎస్ పార్టీ ఖానాపూర్ నియోజక వర్గ ఇంచార్జ్ భూక్యా జాన్సన్ నాయక్ అన్నారు. ప్రాణం విలువ తెలియని కిరాతక హంతకుల దుష్ట చర్యలను సమస్త సమాజం ఖండించాలని పిలు పునిచ్చారు. ఉగ్రవాదులు ఎక్కడో దాక్కొని అమాయకులైనటువంటి ప్రజలపైతుపాకీ తూటాలతో దాడి చేయడం నీతిమాలిన చర్య అని విరుచకబడ్డారు. మానవత్వం ఉన్న వారెవరు ఇలాంటి చర్యలు చేప ట్టరని తెలిపారు. ఇలాంటి ఉగ్రమూకలను తప్పకుండా తుదముటిం చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉగ్రదాడిలో మరణించిన వారికి తన ప్రగాఢ సంతాపాన్ని వారి కుటుంబాలకు సానుభూతిని తెలియజేశారు. క్షతగాత్రులకి ఉన్నత స్థాయి వైద్యం అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అందరు కోలుకోవాలని ఆకాంక్షిం చారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా ధరిత్రి దినోత్సవం



ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ : ప్రభుత్వ డిగ్రీ కళాశాల నిర్మల్ లో ధరిత్రి దినోత్సవాన్ని జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో ఘనంగా జరుపు కున్నారు. ఈ సందర్భంగా ధరిత్రిని కాపాడుకుంటామని ప్రతిజ్ఞ చేశారు. భూమి పుట్టుక, వాతావరణ మార్పులు,భూతాపం,గ్రీన్ హౌస్ ప్రభావం, ధరిత్రి దినోత్సవం ఆవశ్యకతను గురించి వివరిం చారు. చెట్లు నాటాలని అవి మన మనుగడను కాపాడుతాయని వక్తలు అభిప్రాయపడ్డారు.కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.సుధాకర్ మాట్లాడుతూ చెట్లను నాటాలని,నరకరాదని,ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని ప్లాస్టిక్ కవర్లను తిరిగి ఉపయోగించడానికి కిరాణా షాపులలో ఇవ్వవచ్చని తెలియజేశారు.వాడి పడేసిన ప్లాస్టిక్ కవర్లను అలాగే బయట పారేయకుండా వాటన్నింటిని ఒక ప్లాస్టిక్ బాటిల్ లో కూర్చి పడేయటం ద్వారా తక్కువ స్థలాన్ని ఆక్రమిస్తాయని తెలి యజేశారు.ధరిత్రి దినోత్సవం సందర్భంగా జాతీయ సేవా పథకం జిల్లా సమన్వయకర్త అర్చన కళాశాలలో విత్తన బ్యాంకును ఏర్పాటు చేశారు.మీరు ఇంట్లో తిని పడవేసే విత్తనాలను ఎండబెట్టి విత్తన బ్యాంకులో జమ చేయాలని మామిడి, అల్లనేరేడు, బొప్పాయి, సీతా ఫలం, చింత, వేప మొదలైన విత్తనాలను సేకరించి విత్తన బంతు లను తయారుచేసి, అడవులను పెంచవచ్చని తెలియజేశారు.పర్యావ రణ ప్రేమికులు ఈ కార్యక్రమంలో పాలుపంచుకోవచ్చని విత్తనా లను ఎండబెట్టి కళాశాలలోని విత్తన బ్యాంకులో జమ చేయవచ్చని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్, ఎం.సుధాకర్ వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ యు.గంగాధర్, ఎన్ఎస్ఎస్ జిల్లా సమన్వయకర్త జి.అర్చన, జాకీర్ హుస్సేన్, సూర్య సాగర్, నాక్ సమన్వయకర్త డాక్టర్.టి.శ్రీనివాస్, హేమలత, ఐక్యుఏసి సమ న్వయకర్త జి.సు భాష్, కెరియర్ గైడెన్స్ సమన్వయకర్త కే.రమేష్, హేమలత, శ్రీహరి, డాక్టర్ రజిత, ఉమేష్, ఆఫ్రిన్, రహమాన్, దీవెన అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## భూభారతిపై అవగాహన



ప్రజాపక్షం/లోకేశ్వరం : మన్మద్ గ్రామంలో భూభారతి, కార్యక్రమంపై ఎమ్మార్వో మోతీరామ్ అవగాహన చేశారు. ఈ సందర్భంగా మాట్లా డుతూ రైతులు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన భూభారతి చట్టం ద్వారా ప్రజల భూసంబంధిత సమస్యలు ఇక భవిష్యత్తులో తలెత్త కుండా ఉంటాయని పేర్కొన్నారు. భూమి రిజిస్ట్రే షన్ అనంతరం లబ్ధిదారుడి పట్టా పాస్ బుక్ లో భూ మ్యాపింగ్ నమోదువుతుందని తదితర సమా చారం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ మౌనిక పంచాయతీ సెక్రెటరీ నాయకులు భోజ రెడ్డి శంకర్ గౌడ్ గ్రామస్తులు రైతులు పాల్గొన్నారు.

## విద్యార్థుల ప్రతిభ

డియర్ ఫ్యూచర్ మీ హస్తలిఖిత లేఖలో 75వ స్థానం సాధించిన విద్యార్థులు



**ప్రజాపక్షం / ఆర్మూర్ :** యునైటెడ్ స్కూల్స్ ఆర్గనైజేషన్ జాతీయ స్థాయిలో నిర్వహించిన ప్రతిభా పోటీల్లో జక్రాన్‌పల్లి మండలం, బాలానగర్ ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులు మాగేమ్ వరుణ్ 5వ తరగతి, జెండాడే సామ్రాట్ 7వ తరగతి, డియ ర్ ఫ్యూచర్ మీ హస్తలిఖిత లేఖ రాసే ప్రచారంలోపాల్గొని, దేశ వ్యాప్తంగా ఎంపికైన టాప్ 75 మందిలో స్థానం పొందారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జి. సుసమంజసా విద్యార్తులను అభినందిస్తూ సర్టిఫికెట్‌లు అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సునిత, రేవతి, శ్రీనివాస్, విఠల్, నర్సయ్య, వి ద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొని తమ పిల్లల విజయాన్ని ఆనందంతో గర్వంగా ఆస్వాదించారు.

## వన్‌టైం ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి

విలేకరుల సమావేశంలో వినయ్ రెడ్డి వ్యాఖ్యలు



**ప్రజాపక్షం / ఆర్మూర్ :** మునిసిపల్ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆర్మూర్ నియోజకవర్గ ఇన్చార్జి వినయ్ కుమార్ రెడ్డి ఆయన స్వగృహంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఆర్మూర్ నియోజకవర్గానికి అవసరమైన నిధుల కోసం ఇన్‌చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావును రిక్వెస్టు చేసి నిదులు తెప్పించానని ఆయన స్పష్టం చేశారు. ఆర్మూర్ మునిసిపల్‌కు కాంగ్రెస్ హయాంలో కొత్త ఛైర్మన్ ఏర్పడినప్పుడు ఆ పాలకవర్గాన్ని ముఖ్యమంత్రి వద్దకు తీసుకెళ్ళి యుఎఫ్ఐడిసి ఫండ్ ఇవ్వాల్సిందిగా రిక్వెస్ట్ చేసిన ముఖ్యమంత్రి స్పందించి ఈ నిదులు ఇచ్చాడని స్పష్టం చేశారు. అదేవిధంగా ఇన్‌చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావుకు కూడా 3040 సార్లు కలిశానని ఆయన తెలిపారు. ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి ఆర్మూర్‌కు చేసిందేమి లేదని బట్టకాల్చి మంది మీద పారవేయడమే తప్ప వేరే పనిలేదని, ఆయన ఎమ్మెల్యేగా పోటీచేసేటప్పుడు అఫిడవిట్‌లో ఇద్దరు పిల్లలు ఉన్నారని నమోదు చేసిండు, కానీ అతనికి ఉన్నది ముగ్గురు పిల్లలు. అబద్దాలు చెప్పి అందలమెక్కిన రాకేష్ రెడ్డికి నమ్మిన వారిని మోసం చేయడంలో ఆయన దిట్ట అని ఆయన ఎద్దేవా చేశారు. ఖబడ్దార్ రాకేష్ రెడ్డి అభివృద్ధిలో పోటీపడు, అబద్దాలతో కాదు అని ఆయన వార్నింగ్ ఇచ్చారు. కార్యక్రమంలో ఏఎంసి ఛైర్మన్ సాయిబాబా గౌడ్, మునిసిపల్ వైస్ ఛైర్మన్ మున్ను, కాంగ్రెస్ నాయకులు పండిత్ పవన్, కొంతం మురళి తదితరులున్నారు.

## ప్రతీ ఒక్కరూ సద్భావనతో ధర్మ మార్గంలో నడవాలి

పిట్ల కృష్ణ మహారాజ్



**ప్రజాపక్షం/ఎడపల్లి:** సమాజంలో ప్రతీ ఒక్కరూ సత్ప్రవర్తన కలిగి ఉండి సద్భావనతో ధర్మ మార్గంలో నడుచుకోవాలని మల్లారం లింగేశ్వర గుట్ట ఆశ్రమ పీఠాధిపతి పిట్ల కృష్ణ మహారాజ్ పేర్కొన్నారు. నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలంలోని వడ్డేపల్లి గ్రామంలో శ్రీ హనుమత్ సమేత ఆత్మ లింగేశ్వర శివాలయ 13వ వార్షికోత్సవాన్ని గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మల్లారం లింగేశ్వర గుట్ట ఆశ్రమ పీఠాధిపతి పిట్ల కృష్ణ మహారాజ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని ఉదయం నుంచి ఆలయంలో రుద్రాభిషేకం నిర్వహించి 216 కలశాలతో ఆలయ శిఖరానికి కుంభాభిషేకం నిర్వహించామని తెలిపారు. అదేవిధంగా ఆలయ ప్రాంగణంలో యజ్ఞం నిర్వహించి మహిళలతో సామూహిక కుంకుమార్చన నిర్వహించామని అన్నారు. ప్రతి ఒక్కరూ సత్ప్రవర్తన కలిగి ఉండి స్త్రీల పట్ల గౌరవంతో మెదులుతూ భక్తీ భావనలు అలవర్చుకొని ధర్మ మార్గంలో నడుచుకోవాలని సూచించారు. ఒకరి పట్ల మరోకరికి సద్భావన కలిగి ఉంటే ప్రతీ ఒక్కరికీ మేలు కలుగుతుందని, దీని వల్ల ప్రజలంతా సుఖ సంతోషాలతో ఫరడవిల్లుతారని అన్నారు. నేటి కాలంలో భక్తి భావనలు పెంపొందించుకోవాలని, హిందూ సంస్కృతిని కాపాడుకునేందుకు పుణ్యక్షేత్రాల సందర్శన అతి ముఖ్యమన్నారు. అనంతరం ఆలయానికి వచ్చిన భక్తుల సౌకర్యార్థం అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు, చుట్టు ప్రక్కల గ్రామాల ప్రజలు భారీగా పాల్గొన్నారు.

## ఇంటర్ ఫలితాల్లో సత్తా చాటిన విద్యార్థులు

రాష్ట్రస్థాయి ర్యాంకు సాధించిన అంగోత్ జ్యోతి



**ప్రజాపక్షం/బాన్సువాడ :** బాన్సువాడ మండలంలోని కొత్తబాది ఆదర్శ పాఠశాల జూనియర్ కాలేజీ విద్యార్థులు ఇటీవల విడుదలైన ఇంటర్మీడియట్ ఫలితాల్లో బైపిసిలో 992 మార్కులతో రాష్ట్ర స్థాయి ర్యాంకు సాధించడం పట్ల పాఠశాల ప్రిన్సిపల్ కమల్ కిషోర్, ఉపాధ్యాయ బృందం విద్యార్థిని అభినందించారు. ప్రయివేటు పాఠశాలలకు దీటుగా ఆదర్శ పాఠశాలలో విద్యార్థులకు క్రమబద్ధమైన బోధన అందించడంతోపాటు ఉపాధ్యాయుల కృషితోపాటు విద్యార్థుల శ్రమవల్ల ఇంటర్మీడియట్ ఫలితాల్లో 71 శాతం ఫలితాలు రావడంతో పలువురు విద్యార్థులను అభినందించారు. ఎంపిసిలో నేనావత్ మీనాక్షి 957, సిఇసి ఎం జ్యోతి 950, మార్కులతో పాటు 900కు పైగా మార్కులు సాధించిన 15 మంది విద్యార్థులు తమ ప్రతిభను కనబరచడంతో ఉపాధ్యాయులు ఆనందం వ్యక్తం చేశారు. ఆదర్శ పాఠశాలలో ఉచిత విద్య అందించడంతో పాటు విద్యార్థులకు మౌలిక సదుపాయాలతో కార్పొరేట్ పాఠశాలకు దీటుగా విద్యార్థులు రాణించడంతో విద్యార్థుల తల్లిదండ్రులు ఆదర్శ పాఠశాలలో తమ పిల్లలను చేర్పించేందుకు ఆసక్తి కనబరుస్తున్నారు.

**అందరి కృషి వల్లే ఇంటర్మీడియట్ ఫలితాలు**

ఆదర్శ పాఠశాల ఉపాధ్యాయులతో పాటు విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రుల సమన్వయంతో ఇంటర్మీడియట్ ఫలితాల్లో ఆశించిన ఫలితాలు రావడంతో మాపై మరింత బాధ్యత పెరిగిందని ప్రిన్సిపల్ కమల్ కిషోర్ అన్నారు. విద్యార్తులు క్రమం తప్పకుండా తరగతులకు హాజరయినట్లయితే విద్యార్తులు ఉన్నత చదువులు చదివేందుకు ఇంటర్మీడియట్ విద్యఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు.

## మహనీయుల జయంతి ఉత్సవాలను విజయవంతం చేయాలి

ఎస్సీ, ఎస్టీ హక్కుల పరిరక్షణ కమిటీ సభ్యులు



**ప్రజాపక్షం/ఎడపల్లి:** 30న ఎస్సీ, ఎస్టీ హక్కుల పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో నిజామాబాద్ జిల్లా బోధన్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో నిర్వహించే మహనీయుల జయంతి ఉత్సవాలను విజయవంతం చేయాలని ఎడపల్లి మండల అంబేద్కర్ దళిత సేవ సంఘం నాయకులు పిలుపునిచ్చారు. నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండల కేంద్రంలో బుధవారం ఉత్సవ కార్యక్రమ వాల్ పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా మాల మహానాడు బోధన్ డివిజన్ సంయుక్త కార్యదర్శి శ్రావణ్ కుమార్, మండల అంబేద్కర్ దళిత సేవ సంఘం అధ్యక్షుడు సూర్యాకాంత్ వాగ్మరేలు స్థానిక విలేకరుల సమావేశంలో మాట్లాడారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్, మహాత్మ జ్యోతిభా పూలే, జగ్జీవన్ రాం జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎస్సీ, ఎస్టీ హక్కుల పరిరక్షణ కమిటీ బోధన్ డివిజన్ కన్వీనర్ నీరడి ఈశ్వర్ అధ్యక్షతన నిర్వహించే ఈ కార్యక్రమానికి దళిత సేన రాష్ట్ర అధ్యక్షులు జెబి రాజు, గాలి వినోద్ కుమార్, ప్రసన్న హరికృష్ణ తదితరులు హాజరవుతున్నట్లు తెలిపారు. అలాగే నర్సిరోడ్ నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు బైక్ ర్యాలీ ఉంటుందన్నారు. ఈ నెల 30న సాయంత్రం 4గంటలకు నిర్వహించే జయంతి ఉత్సవాలకు దళిత గిరిజన బీసీ సోదరీ సోదరులు హాజరుక ఆవాలని కోరారు. ఈ సమావేశంలో దళిత సేవ సంఘం నాయకులు ప్రముఖ సీనియర్ న్యాయవాది కన్వీనర్ నీరడి ఈశ్వర్, బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు సింగాడే పాండు, సలహాదారుడు కొండ్ర వెంకటి, కో కన్వీనర్ నీరడి రవి, భీమ్ రావు, సురేందర్, మండల అధ్యక్షులు సాయిలు, మచ్కూరి గంగాధర్, జగ్గరి మోహన్, ప్రదీప్, గౌతమ్, నగేష్, రాహుల్, పరిషిత్, వాగ్మరే సిద్దార్థ తదితరులు పాల్గొన్నారు.

## జాన్కంపేట్‌లో చోరీ..



**ప్రజాపక్షం/ఎడపల్లి:** నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండల పోలీస్ స్టేషన్ పరిధిలోని జాన్కంపేట్‌లో భారీగా చోరి జరిగింది. ఈ సంఘటన బుధవారం ఉదయం వెలుగు చూ సింది. వివరాల్లోకి వెళ్లితే.. పారపల్లి శంకర్ అనే వ్యక్తి కుటుంబ సమేతంగా ఇంట్లో నిద్రిస్తుండగా గుర్తు తెలియని వ్యక్తులు ఇంట్లోకి చొరబడి చోరికి పాల్పడ్డారు. పడక గదిలో ఉన్న బీరువాలోని మూడున్నర తులాల బంగారంతో పాటు ఆరు బయట నిద్రిస్తున్న బాధితుని భార్య మెడలో నుంచి రెండు తు లాల పుస్తెల తాడు, ఐదు వేల నగదును ఎత్తుకెళ్లారు. ఈ చోరి సమయంలో అలికిడి కావడంతో బాధితుని కొడుకు లేసి దుండగున్నీ వెం బడించడంతో పారిపోయాడు. పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు. ఈ మేరకు క్లూస్ టీమ్ సంఘటన స్థలానికి చేరుకొని ఆనవాళ్లు, వేలి ముద్రలు సేకరించారు. ఈ చోరి ఘటనలో మొత్తం ఐదున్నర లక్షల సొత్తు చోరికి గురైందని బాధిత కుటుంబ సభ్యులు తెలిపారు. ఎండ కాలం ఆరు బయట నిద్రించేవాళ్లు అప్రమత్తంగా ఉండాలని, విలువైన నగలు, బంగారంతో బయట పడుకోకూడదని ఈ సందర్భంగా ఎస్సై వంశీ కృష్ణా రెడ్డి సూచించారు.

## ఇన్‌స్టాగ్రామ్‌లో పరిచయమై.. మైనర్‌ను పెళ్లి చేసుకున్న యువకునిపై ఫిర్యాదు

**ప్రజాపక్షం/ఎడపల్లి:** ఇన్‌స్టాగ్రామ్‌లో ఓ యువకుడికి ఓ మైనర్ బాలిక పరిచయమైంది. అది కాస్త ప్రేమగా మారింది. ఇద్దరు మధ్య ప్రేమ చిగురించడంతో ఆ మైనర్ బాలికను యువకుడు తీసుకెళ్లిపోయాడు. జిల్లాలు వేర్వేరు కావడంతో ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. దీనికి సంబంధించిన బాధితురాలి తండ్రి తెలిపిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. ఇన్‌స్టాగ్రామ్‌లో ఏర్పడ్డ పరిచయం ప్రేమగా మారింది. అదికాస్త ఇంట్లో చెప్పకుండా యువకుడితో వెళ్లే వరకు వచ్చింది. ఈ ఘటన ఎడపల్లి మండలంలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సిద్దిపేట జిల్లా నాగపురి గ్రామానికి చెందిన మాంగోల్ నరేష్ అనే యువకుడు(32) ఎలక్ట్రిషియన్ పనులు చేస్తుంటాడు. ఈ క్రమంలో నరేష్ ఇన్‌స్టాగ్రామ్‌లో నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలంలోని ఓ గ్రామానికి చెందిన ఓ మైనర్ బాలికతో పరిచయం ఏర్పడింది. పరిచయం కాస్త ప్రేమగా మారింది. ఇద్దరు ఇన్‌స్టాగ్రామ్‌లోనూ, ఫోన్‌లోనూ ఛాటింగ్ చేసుకోవడం, తరచూ మాట్లాడుకోవడం జరిగేది. తనకు విద్యుత్ శాఖలో ఉన్నత స్థానంలో ఉద్యోగం ఉందని నమ్మబలికి ఈ నేపథ్యంలో తనను పెళ్లి చేసుకోవాలని చెప్పాడని, అయితే ఆ బాలిక అడ్డు చెప్పడంతో బలవంతంగా 2023 నవంబర్ నెలలో నరేష్ తన కూతురును జాన్కంపేట్ శివారులోని లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో పెళ్లి చేసుకొని తన ఇంటికి తీసుకెళ్లాడని తెలిపారు. ఈ క్రమంలో ఆ మైనర్ బాలికపై శారీరకంగా, మానసికంగా బాధించాడని, అలాగే బాలిక వద్ద గల నాలుగు తులాల బంగారం, రూ.20వేల నగదు నరేష్ తీసుకున్నాడని తెలిపారు. ఈ క్రమంలో రెండున్నర నెలల తరువాత తన కూతురు ఇంటికి చేరుకొందని, అయితే ప్రెగ్నెన్సీ టెస్ట్‌లో పాజిటివ్ రావడంతో ఆమెను నరేష్ వద్దకు పంపారు. అయితే ఆ బాలికతో న్యూడ్ వీడియోల్లో నటించమని నరేష్ ఒత్తిడి తీసుకురావడంతో ఒప్పుకొని తన కూతురును కొట్టడం ప్రారంభించాడని, దీంతో 2024 అక్టోబర్ నెలలో ఇంటికి తిరిగి వచ్చిందని తెలిపారు. ఈ మేరకు ఇటీవల ఓ మగ బిడ్డకు జన్మనిచ్చిందని, అయితే నరేష్ తిరిగి వస్తాడని చూసిన వారికి నిరాశ ఎదురు కావడంతో తాము మోసపోయామని గ్రహించి ఎడపల్లి పోలీసులకు నరేష్‌పై ఫిర్యాదు చేశారు.

## విద్యార్థులకు ఉచితంగా ఏకరూప దుస్తుల పంపిణీ

ఆ గ్రామానికి తండ్రితో ఉన్న అనుబంధం తనయుడు కొనసాగించడం అభినందనీయం



**ప్రజాపక్షం/ఆర్మూర్ :** మండలంలోని పల్లె (హరిపూర్) ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు కీర్తి శేషులు రుక్మారెడ్డి జ్ఞాపకార్థం వారి కుమారుడు హైదరాబాద్‌లో స్థిరపడ్డ రియల్ ఎస్టేట్ వ్యాపారి నారాయణ రెడ్డి సహకారంతో ఉచితంగా ఏకరూప దుస్తులను పంపిణీ చేశారు. ఈ మేరకు బుధవారం ప్రాథమిక పాఠశాలలో పేరెంట్స్ మీటింగ్ నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామస్తుల చేతుల మీదుగా విద్యార్థులకు ఏకరూప దుస్తులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ విద్యార్తులు బాగా చదివి భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు చేరుకోవడం ద్వారా కన్న తల్లిదండ్రులతో పాటు గ్రామానికి పేరు ప్రతిష్టలు తీసుకురావాలన్నారు. పల్లె గ్రామానికి దాత నారాయణ రెడ్డి చేస్తున్న సేవలు మరిచిపోలేనివని వారి తండ్రికి తమ గ్రామానికి ఉన్న అనుబంధాన్ని ఇలా కొనసాగించడం గొప్ప విషయమని వారు కొనియాడారు. అనంతరం ప్రధానోపాధ్యాయుడు గంగారాం మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్తులకు సురక్షితమైన ఉపాధ్యాయులతో నాణ్యమైన విద్యను బోధించడం జరుగుతుందన్నారు. బడి ఈడు వయసు కలిగిన వారిని బడిలో చేర్పించాలని తల్లిదండ్రులను కోరారు. ప్రభుత్వ బడులకు అందించే సౌకర్యాలను వసతులను విద్యార్తులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుడు రమేష్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రామ్‌సన్, విడిసి అధ్యక్షుడు రవి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొంపల్లి సుధాకర్, బిట్లా సుమన్, రాగం నరష్, పూజారి శ్రీనివాస్, ఆది సంతోష్, రవి, గ్రామ సంఘం మహిళా అధ్యక్షురాలు అనిత, మహిళా సంఘం సభ్యులు లాస్య, అలేఖ్య, శ్రీలత, రాజా గంగు తదితరులు పాల్గొన్నారు.

# తండ్రిపై దాడిచేసిన కొడుకు రిమాండ్

**ప్రజాపక్షం/ధర్మపురి:** కన్న తండ్రిపై రోకలిబండతో దాడి చేసి గాయపర్చిన ఘటనలో కొడుకుపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు జగిత్యాల జిల్లా ధర్మపురి పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ పులిచర్ల ఉదయ్ కుమార్ తెలిపారు. ఎస్ఐ కథనం మేరకు ధర్మపురి మండలంలోని కొసునూరి పల్లె గ్రామానికి చెందిన వేముల విక్రం రెడ్డి కుటుంబంలో చోటు చేసుకున్న విభేదాల నేపథ్యంలో తన తండ్రి సుకేందర్ రెడ్డిని రోకలి బండతో మోది గాయపర్చగా బాధితుడి పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని విక్రం రెడ్డిని అదుపులోకి తీసుకున్నారు. అనంతరం కోర్టులో హాజరుపర్చగా మేజిస్ట్రేట్ జైలుకు పంపినట్లు ఎస్ఐ ఉదయ్ కుమార్ తెలిపారు.

# రైతు మహోత్సవ సభకు తరలిన రైతులు



**ప్రజాపక్షం/మల్లాపూర్ :** నిజామాబాద్ జిల్లా కేంద్రంలో జరుగుతున్న రైతు మహోత్సవ సభకు మండల వ్యాప్తంగా రైతులు బుధవారం తరలివెళ్లారు. వ్యవసాయ రంగంలో నూతన ఒరవడులను అనుసరించేలా అవగాహన కల్పిస్తూ మహోత్సవ సభలు ఏర్పాటు చేయడం అభినందనీయమని నాయకులు అన్నారు. ఈ కార్యక్రమంలో భారతీయ కిసాన్ సంఘ్ జిల్లా అధ్యక్షుడు కాసారం భూమారెడ్డి, రైతు సంఘాల నాయకులు కల్లెం మైపాల్ రెడ్డి, లింబ రెడ్డి, లక్ష్మా రెడ్డి, జలపతి రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, మల్లయ్య, జీవన్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, మైపాల్ తదితరులు ఉన్నారు.

# సార్వత్రిక పరీక్షా కేంద్రాల తనిఖీ

**ప్రజాపక్షం/నిర్మల్ రూరల్ :** జిల్లా విద్యాశాఖ అధికారి పి.రామారావు నిర్మల్ లోని సార్వత్రిక పరీక్షా కేంద్రాలను బుధవారం సందర్శించారు.ముందుగా ప్రభుత్వ పాఠశాల జుమ్మేరాత్ పేట్ న తనిఖీ చేశారు.ఇక్కడ మొత్తం 49 మందికి గాను 36 మంది హాజరు కాగా,13 మందికి గైర్హాజరు అయ్యారు.ఇతరులు ఎవరిని కూడా పరీక్ష కేంద్రంలోనికి అనుమతించవద్దని,ఎవరైనా విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే వారిని రిలీవ్ చేయాలని సిఎస్ రవి బాబు,డివో వెంకటరమణ కు సూచించారు.అనంతరం ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల ను తనిఖీ చేశారు.ఇక్కడ207 మందికి గాను 177 మంది హాజరు కాగా 30 మంది గైర్హాజరు అయ్యారు.ప్రతీ గదిలోకి వెళ్లి తనిఖీ చేశారు.ఎవరు కూడా నకలు కొట్టరాదని,చూచి రాస్తే కేస్ బుక్ చేయడం జరుగుతుందని,భవిష్యత్తు లో పరీక్షలు రాయలేరని,ఎన్నో ఇబ్బందులు ఎదురవుతాయని అభ్యర్థులకు వివరించారు.ఎలాంటి కాపీయింగ్ కి పాల్పడకుండా జాగ్రత్తగా ఉండాలని సిఎస్ పరమేశ్వర్,డివో తఫీమోద్దీన్ లకు సూచించారు.తదుపరి ప్రభుత్వ ఉన్నత పాఠశాల కస్బాను సందర్శించారు.ఇక్కడ 193 మందికి గాను 151 మంది హాజరు అయ్యారని,42 మంది గైర్హాజరు అయ్యారన్నారు.ఇక్కడ ప్రతీ గది లోకి వెళ్లి విద్యార్థులను తనిఖీ చేశారు.అభ్యర్థులను క్షుణ్ణంగా తనిఖీ చేయాలని,ఒకరు బదులు ఒకరు పరీక్ష రాయరాదని,ఇన్విజిలేటర్ లు జాగ్రత్తగా ఉండాలని సి.ఎస్.వాణి,డివో శ్రీనివాస్ లకు సూచించారు.మధ్యాహ్నం ప్రభుత్వ పాఠశాల ఈద్గావ్ ను సందర్శించి తనిఖీ చేశారు.ఇక్కడ 50 మందికి గాను 42 మంది హాజరు కాగా,8 మంది గైర్హాజరు అయ్యారని ఆయన తెలిపారు.అభ్యర్థుల ఆధార్ కార్డ్ లను ,హాల్ టికెట్ తో ఫోటో,సంతకం లతో సరిచూడాలని సిఎస్ నీరజ రాణి ,డివో మధుసూదన్ లకు సూచించారు.అభ్యర్థులను సమయానికి లోనికి అనుమతించాలని,5 ని.ఆలస్యానికి మాత్రమే అనుమతి ఉందని,గమనించాలని తెలిపారు.ఆయన వెంట జిల్లా విద్యాశాఖ సమన్వయకర్త యన్.ప్రవీణ్ కుమార్,విద్యాశాఖ ఎగువ సహాయకుడు మహేశ్వర్ తదితరులున్నారు.

# కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు ధర

**ప్రజాపక్షం / మల్లాపూర్ :** రైతుల సౌకర్యార్థం ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలోని విక్రయించి మద్దతు ధరను పొందాలని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అంతడుపుల పుష్పలత నర్సయ్య అన్నారు. ఈ సందర్భంగా బుధవారం గుండన్నపల్లి, ఓబులాపూర్, గొర్రెపల్లి, వేంపల్లి, వాల్గొండ గ్రామాలలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు.



రైతులు నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ ఆరబెట్టిన ధాన్యాన్ని కేంద్రాలకు తీసుకువచ్చి ప్రభుత్వం అందించే మద్దతు ధరను పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి వైస్ చైర్మన్ నారాయణ రెడ్డి, జిల్లా ఏపిఎం రమాదేవి, ఏపిఎం దేవరాజు, సిసిలు రమేష్, లక్ష్మి రాజం, రాజు, మాజీ సర్పంచులు భూపెల్లి దేవయ్య, మామిడి లక్ష్మారెడ్డి, నాయకులు నాసం రాజ తిరుపతి, మల్లారపు వేణు, అంజయ్య తదితరులు ఉన్నారు.

# పాఠశాలల్లో వార్షికోత్సవ వేడుకలు

**ప్రజాపక్షం/ధర్మపురి:** జగిత్యాల జిల్లా ధర్మపురి మండలంలోని పలు పాఠశాలల్లో బుధ వారం పాఠశాల వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. తిమ్మాపూర్‌లోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో హెడ్మాస్టర్ శ్రీనివాస్ రావు ఆధ్వర్యంలో పాఠశాల యాన్యువల్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. అలాగే రామయ్యపల్లె గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో వార్షికోత్సవం వేడుకలు, తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు ప్రత్యేక వేషాధారణ, సాంస్కృతిక కార్యాక్రమాలు ఆకట్టుకున్నాయి. ప్రధానోపాధ్యాయులు దాసరి భీమయ్య, అమ్మ పాఠశాల కమిటీ చైర్మన్ లక్ష్మి , ఉపాధ్యాయులు మసూద్ బేగం పాల్గొన్నారు.

# భూభారతిపై రైతులకు అవగాహన

(మొదటిపేజీ తరువాయి)

కలుగుతుందని విప్ వివరించారు. మన ప్రాంతాన్ని రాజకీయాలకతీతంగా అభివృద్ధి పథంలో తీసుకెళ్తానని స్పష్టం చేశారు. అనంతరం కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడారు. ధరణి స్థానంలో కొత్త భూమి హక్కుల రికార్డు భూ భారతి రాష్ట్ర ప్రభుత్వం అమలులోకి తీసుకు వచ్చిందని తెలిపారు. రెండు చట్టాల మధ్య తేడాలను వివరించారు. హక్కుల రికార్డులలో తప్పుల సవరణకు అవకాశం ఉందని, రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ చెయ్యడానికి ముందు భూముల సర్వే, మ్యాప్ జియో ట్యాగింగ్ తో పాస్ బుక్కులు జారీ చేస్తారని వివరించారు. పెండింగ్ సాదా బైనామా దరఖాస్తుల పరిష్కారం లభిస్తుందని వెల్లడించారు. వారసత్వంగా వచ్చిన భూములకు మ్యుటేషన్ చేసే ముందు నిర్ణీత కాలంలో విచారణ చేస్తారని, భూమి హక్కులు ఎలా సంక్రమించినా మ్యుటేషన్ చేసి రికార్డులలో నమోదు చేస్తారని వివరించారు, పాసుపుస్తకాలలో భూమి పటం ఉంటుందని స్పష్టం చేశారు. రిజిస్ట్రేషన్ అనంతరం భూధార్ కార్డుల జారీ చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ ఎమ్ సీ చైర్మెన్ రొండి రాజు, వేములవాడ అర్బన్, రూరల్ తహసీల్దార్లు విజయ్ ప్రకాష్ రావు, అబూ బాకర్, వ్యవసాయ అధికారి సాయి కిరణ్ పెద్ద సంఖ్యలో పాల్గొన్న రైతులు తదితరులు ఉన్నారు.

# స్మార్ట్ సిటీ నిధులు దుర్వినియోగంపై చర్యలేవీ?

(మొదటిపేజీ తరువాయి)

సమ్మర్ కోచింగ్ క్యాంపు నిర్వహించానని తెలిపారు. క్రీడాస్పూర్తిని పెంచాలని ప్రోత్సహించి కొన్ని లక్షల రూపాయలతో గుడ్లు, అరటిపండ్లు, పాలు అందజేశామని పేర్కొన్నారు. వెంటనే కలెక్టర్ అధికారులు స్పందించి ఉచితంగా సమ్మర్ కోచింగ్ క్యాంపు నిర్వహించి బడ్జెట్‌లో గుడ్లు, పాలు, అరటిపండ్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. గతంలో తాను ఆధారాలతో అధికారులు చేసిన అవినీతిని బట్టబయలు చేసిన కేసును వెంటనే విచారణ చేపట్టాలని కలెక్టర్‌ను కోరారు. సమావేశంలో గుంజపడుగు హరిప్రసాద్, కెంసారపు తిరుపతిలు పాల్గొన్నారు.

# ప్రధాన మంత్రి పచ్చి కార్మిక వ్యతిరేకి

(మొదటిపేజీ తరువాయి)

ఆర్థిక విధానాలు కార్పోరేట్ శక్తులకు అనుకూలంగా కేంద్రం వ్యవహరిస్తుందని అన్నారు. మోదీ ఆర్థిక విధానాలు ప్రజలకు కూలీలకు కార్మికులకు ఎవరికి ఉపయోగపడటం లేదని ప్రజల కొనుగోలు శక్తి రోజు రోజుకు దిగజారి పారిశ్రామిక ఉత్పత్తి తగ్గుతుందన్నారు. లేబర్ కోడ్‌లు అమలు అయితే 99శాతం పరిశ్రమలకు కార్మిక చట్టాలు వర్తించవని, కార్మిక చట్టాలన్నీ నీరు గారిపోతాయన్నారు. ఈ సమావేశంలో జిల్లా నాయకులు పంతం రవి, మీసం లక్ష్మ ణ్ తదితరులు పాల్గొన్నారు.



# ఉగ్రవాదుల దిష్టిబొమ్మ దహనం



**ప్రజాపక్షం/రామడుగు:** పహల్గం ఉగ్రదాడిని ఖండిస్తూ బిజెపి రామడుగు మండల శాఖ ఆద్వర్యంలో నిరసన ప్రదర్శనలు నిర్వహించారు. ఈ సంధర్బంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ హిందువులపై దాడి పిరికిపంద చర్య అని తీవ్రంగా ఖండించారు. హిందువులపై దాడులు జరుగుతుంటే ఏ ఇతర పార్టీలు స్పందించడం లేదని, వారి పక్షాన నిలిచేది కేవలం బిజెపియేనని తెలిపారు. బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మేకల ప్రభాకర్ యాదవ్, జిల్లా కార్యదర్శి ఉప్పు రాంకిషన్, మాజీ మండల శాఖ అధ్యక్షుడు ఒంటెల కరుణాకర్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు బండ తిరుపతి రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శిలు పోచంపెల్లి నరేష్, పురెళ్ల శ్రీకాంత్ గౌడ్, మండల ఉపాధ్యక్షులు వేముండ్ల కుమార్, కారుపాకల అంజిబాబు, సీనియర్ నాయకులు కట్ట రవీందర్, యువ మోర్చా జిల్లా కార్యవర్గ సభ్యులు ఎడవెల్లి రాం, మండల యువ మోర్చా ప్రధాన కార్యదర్శి ఎడవెల్లి లక్ష్మ ణ్, వంచ మనోజ్, సుదగోని మహేష్ గౌడ్, బూత్ కమిటీ అధ్యక్షుడు కడారి శ్రీనివాస్, రాగం కనకయ్య, బొజ్జ తిరుపతి, అనుపురం శంకర్ గౌడ్, భూస మధు, చేవెళ్ల అక్షయ్ పాల్గొన్నారు.

# పెండింగ్ బిల్లులన్నీ తక్షణమే విడుదల చేయాలి

## పిఆర్‌టియు టిఎస్ జిల్లా అధ్యక్షులు బోయినిపెల్లి ఆనందరావు

**ప్రజాపక్షం/గొల్లపల్లి :** తెలంగాణలోని ఉద్యోగ ,ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులను తక్షణమే విడుదల చేయాలని పి ఆర్ టి యు టి ఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోయిని పెల్లి ఆనందరావు ,యాళ్ల అమర్నాథ్ రెడ్డి డిమాండ్ చేశారు .జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలంలోని రాపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గెజిటెడ్ ప్రధాన ఉపాధ్యాయులు చంద్రకళ పదవి విరమణ సన్మాన మహోత్సవానికి ముఖ్య అతిథులు గా పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ 2024 మార్చి తర్వాత పదవి విరమణ పొందిన ఉద్యోగ ఉపాధ్యాయులు దాదాపు 9,000 మంది ఉన్నారని వారి యొక్క గ్రాటివిటీ కమిటేషన్ జిపిఎఫ్ సరెండర్ మెడికల్ బిల్లులు 8 వేల కోట్లు పెండింగ్ లో ఉన్నా యని ,దీంతో ఉపాధ్యాయులు మానసికం గా ఇబ్బందులు పడుతున్నారన్నారు . పెండింగ్ లో ఉన్న బిల్లులను ప్రభుత్వం వెంటనే చెల్లించాలని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయురాలు చంద్రకళ 37 సంవత్సరాల ఉద్యోగ జీవితంలో ఎంతోమంది విద్యార్థు లను ఉత్తములుగా తయారు చేశారని అంతేకాకుండా పాఠశాలలో మౌలిక సదుపాయాలు చేశారని అన్నారు .అనంతరం చంద్రకళ ను ఘనంగా సన్మానించారు .ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి ప్రధాన ఉపాధ్యాయులు నరేంద్ర ,మండల విద్యాధికారి జమున ,అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ టి ఆర్ టి యు టి ఎస్ నాయకులు శ్రీనివాస్, ప్రశాంతి ,ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

